



# విశ్వంవాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 74 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 07 డిసెంబర్ 2025 పేజీలు : 12 వెల : 2/-


## ఇజ్రాయెల్ 'దెయ్యాల'తో పోరాడుతోంది

### సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరా ఎద్దేవా



విశ్వం వాయిస్ న్యూస్ : గాజా యుద్ధం తర్వాత ఇజ్రాయెల్ 'దెయ్యాల'తో పోరాడుతోందని సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరా ఎద్దేవా చేశారు. ఆ దేశం కొత్త శత్రువుల కోసం వెతుకుతోందని తెలిపారు. దోహా ఫోరంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. సిరియాలో ఏడాది క్రితం తాను మిగతా .. 2లో..

## కిలో బంగారంతో ఉడాయించి..

### 'స్పెషల్ 26' తరహాలో దోపిడీ



విశ్వం వాయిస్ న్యూస్ : ఆదాయపు పన్ను అధికారుల పేరుతో ఓ దుకాణంలో తప్పుడు సోదాలు నిర్వహించిన కొందరు దుండగులు కిలో బంగారం ఎత్తుకెళ్లిన ఘటన దిల్లీలో ఇటీవల చోటుచేసుకుంది. రంగంలోకి మిగతా .. 2లో..

## భారత్‌తో సంబంధాలు మెరుగుపరచుకోవాలి

### ట్రంప్ భద్రతా వ్యూహం



న్యూయార్క్, విశ్వం వాయిస్ న్యూస్ : భారత్‌తో వాణిజ్య, ఇతర సంబంధాలను మెరుగుపరచుకోవడానికి అమెరికా ప్రయత్నాలు కొనసాగించాలని డొనాల్డ్ ట్రంప్ సర్కారు పేర్కొంది. క్వాడ్ కూటమిలో సహకారం ద్వారా ఇండో-పసిఫిక్ భద్రతకు ఇది దోహదపడుందని తెలిపింది. 'అమెరికా జాతీయ భద్రతా వ్యూహం' పేరిట ట్రంప్ సర్కారు తాజాగా వ్యూహపత్రాన్ని విడుదల మిగతా .. 2లో..



ఈ ప్రభుత్వ హయాంలోనే

## ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..

### తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

దేవరకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మిగతా .. 2లో..

ఇండిగో విమానాల రద్దు..

## అందుబాటులో ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దు కొనసాగుతోంది. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు భారతీయ రైల్వే ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. సికింద్రాబాద్-చెన్నై, చర్లపల్లి-కోల్‌కతా, హైదరాబాద్-ముంబయికి దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. వీటిలో బెర్తులు ఖాళీగా మిగతా .. 2లో..



## సునాయస విజయం..

# సిరీస్ టీమిండియాదే!

### ఇండియా / సౌత్ ఆఫ్రికా మూడో వన్డేలో భారత్ ఘన విజయం..

### 271 పరుగులకు ఒకే ఒక్క వికెట్ కోల్పోయి సునాయసంగా ఛేదించిన భారత్

విశ్వం వాయిస్ న్యూస్ : సౌతాఫ్రికాతో వైజాగ్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా సునాయాసంగా గెలుపొందింది. 271 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదనకు దిగిన భారత్.. కేవలం ఒక వికెట్ కోల్పోయి 39.5 ఓవర్లలోనే ఆటను ముగించింది. యశస్వి జైస్వాల్(116) అజేయ సెంచరీతో చెలరేగాడు. వన్డేల్లో యశస్వికి ఇది తొలి శతకం కావడం విశేషం. 75 బంతుల్లో అర్ధ శతకం చేసిన జైస్వాల్.. మరో 36 బంతుల్లోనే మూడంకెల స్కోరును అందుకున్నాడు. కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ(75) తొలి వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(65) ఆది నుంచి దూకుడుగా ఆడుతూ నాటౌట్‌గా నిలిచాడు. ఈ మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. తొలుత టాస్‌లో గెలుపొందినప్పుడే జట్టుకి విజయం ఖాయం అన్నట్టుగా అభిమానులు భావించారు. బ్యాటింగ్‌కి దిగిన సౌతాఫ్రికా.. ఆరంభంలో వికెట్ కోల్పోయింది. డికాక్(106), టెంబా బవుమా(48) మినహా మిగతా బ్యాటర్లంతా టీమిండియా బౌలర్ల ధాటికి కుప్పకూలారు. 47.5 ఓవర్లకే 270 పరుగులు చేసి సౌతాఫ్రికా ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ కృష్ణ చెరో నాలుగు వికెట్లు తీశారు.

**పవర్ హిట్టింగ్.. రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు**

వైజాగ్ 3వ వన్డేలో రోహిత్ శర్మ 20,000 అంతర్జాతీయ పరుగుల భారీ మైలురాయిని అందుకుని ప్రపంచ రికార్డు సృష్టించాడు. 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలతో హిట్‌మ్యాన్ భారత క్రికెట్ చరిత్రలో అరుదైన ఘనత సాధించాడు. టీమిండియా-సౌతాఫ్రికా జట్లు వైజాగ్ వేదికగా మూడో వన్డేలో తలపడుతున్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులు చేసిన సౌతాఫ్రికా.. టీమిండియాకు 271 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనకి దిగిన భారత్ ఆది నుంచి నిలకడగా ఆడుతుంది. ఈ క్రమంలో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఓ కీలక మైలురాయిని అందుకున్నాడు.

**ప్రపంచంలోనే..**

హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 20,000 పరుగుల మార్కును అధిగమించాడు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే 14వ ఆటగాడిగా.. భారత మిగతా .. 2లో..

రూ.10కోట్లతో

## రహదారుల అభివృద్ధి

### రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గంలో 10 కోట్ల రూపాయల వ్యయంతో పలు రహదారుల అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మిగతా .. 2లో..

తమిళనాడులో

## రోడ్డు ప్రమాదం...

### నలుగురు అయ్యప్ప భక్తులు మృతి



చెన్నై (ప్యారిస్), విశ్వం వాయిస్ న్యూస్ : తమిళనాడులోని రామేశ్వరంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన అయ్యప్ప భక్తులు కారు ఆపి నిద్రిస్తుండగా డీఎంకే నేతకు చెందిన మరో కారు వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురు అయ్యప్ప భక్తులు, డీఎంకే కారు డ్రైవర్ మిగతా .. 2లో..

శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా

## జగన్ వ్యాఖ్యలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : బాబాయ్ హత్యే వాళ్లకి చిన్న విషయమైనప్పుడు.. ఇక పరకామణి చోరీ కేసు వాళ్లకి పెద్ద విషయం ఎలా అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడు కొండల వాడి భక్తుల మిగతా .. 2లో..



రూఫ్ టాప్ సోలార్ పనులు

## వేగవంతం

### భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
### బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

అనంతపురం, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, మిగతా .. 2లో..

గిరిజనులకు జీవనోపాధి

## మార్గాలు పెంచాలి

### - పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి - యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
### - అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ : అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌లతో ఉప ముఖ్యమంత్రులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గతంలో మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## భారత్‌తో సంబంధాలు మెరుగుపరచుకోవాలి

చేసింది. దక్షిణ చైనా సముద్రంలో భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్‌తో బలమైన సహకారం అవసరమని వివరించింది. "మానవజాతి చరిత్రలో అమెరికా అత్యంత విజయవంతమైన, గొప్ప దేశంగా, పుడమిపై స్వేచ్ఛకు నెలవుగా కొనసాగేందుకు ఈ వ్యూహపత్రం ఒక మార్గసూచిగా ఉపయోగపడుతుంది. దేశ సామర్థ్యానికి సంబంధించిన అన్ని అంశాలనూ బలోపేతం చేసుకొని అమెరికాను సురక్షిత, సుసంపన్న, స్వేచ్ఛాయుత, గొప్ప దేశంగా మారుస్తాం" అని ఈ పత్రంలో ట్రంప్ సందేశమిచ్చారు. పశ్చిమార్థగోళంలో ఉమ్మడి వైఖరులను మరింత బలోపేతం చేసుకునేందుకు ఐరోపా, భారత్ సహా ఆసియాలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని వ్యూహపత్రం నిర్దేశించింది. శాంతియుత అధ్యక్షుడిగా ట్రంప్ గుర్తింపు పొందారని తెలిపింది. భారత్-పాకిస్థాన్, ఇజ్రాయెల్-ఇరాన్, గాజా సహా ప్రపంచవ్యాప్తంగా 8 ఘర్షణలకు ఆయన ముగింపు పలికారని వివరించింది.

## కిలో బంగారంతో ఉడాయించి..

దిగిన పోలీసులు.. పలు నగరాల్లో ముమ్మర తనిఖీలు, 72 గంటలపాటు ఛేజ్ చేసి చివరకు ఆ దొంగల ముఠాను పట్టుకున్నారు. ఇందులో దిల్లీ ప్రభుత్వ ఉద్యోగితోపాటు మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రజా సంబంధాల అధికారి ఉన్నట్లు తెలిసింది. బాలీవుడ్ సినిమా 'స్పెషల్ 26'తో ప్రభావితమై ఈ చోరీకి పాల్పడినట్లు నిందితులు చెప్పడం గమనార్హం. సెంట్రల్ దిల్లీలోని ఓ జ్యువెల్లరీ వర్క్‌షాప్‌లో నవంబర్ 27న ఇటీవల చోరీ జరిగింది. దిల్లీ పోలీసులు, ఐటీ అధికారుల పేరుతో కొందరు వ్యక్తులు దుకాణంలోకి చొరబడ్డారు. ఓ వ్యక్తి పోలీసు అధికారి దుస్తుల్లో ఉండగా.. మరికొందరు ఆదాయపు అధికారులుగా నటించారు. అందులో పనిచేసే కార్మికుల మొబైల్ ఫోన్లను సీజ్ చేయడంతోపాటు సీసీ కెమెరాను మూసివేశారు. అనంతరం కేజీ బంగారంతో ఉడాయించారు.

**27 ఏళ్లుగా 50వేల కి.మీ నడక యాత్ర.. ఎవరీ కార్ల్ బుష్బీ?**

వీరిని పట్టుకునేందుకు దిల్లీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. బహదూర్‌గఢ్, గురుగ్రామ్, సోనీపత్, పానీపత్, రోహ్‌తక్, ఝజ్జర్, హిసార్, జింద్‌లలో దాదాపు 1200 కి.మీ మేర నిందితుల కోసం వేట కొనసాగించారు. ఈ క్రమంలో దాదాపు 250 సీసీ కెమెరాలను విశ్లేషించడంతోపాటు అత్యాధునిక సాంకేతికతతో ఆయా మార్గాల్లో వాహనాలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో తొలుత మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగిగా పేర్కొంటున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించడంతో ముఠా గుట్టురట్టయ్యింది. నిందితుల నుంచి 435.03 గ్రాముల బంగారం, రూ.3.97లక్షల నగదు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. దుకాణంలో దాడుల సమయంలో వేసుకున్న దుస్తులను గుర్తించారు. కరోల్‌బాగ్, దేవ్ నగర్ ప్రాంతాల్లోని జ్యువెల్లరీ దుకాణాల్లో భారీ స్థాయిలో బంగారం ఉంటుందని తెలుసుకొని ఈ చోరీ ప్రణాళిక వేసినట్లు నిందితులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. చోరీ తర్వాత కొంత బంగారాన్ని పంచుకొని, మరికొంత బంగారాన్ని విక్రయించి నగదు పంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఇజ్రాయెల్ 'దెయ్యాల'తో పోరాడుతోంది

అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రాంతీయ శాంతి, స్థిరత్వం విషయంలో సానుకూల సందేశాలు పంపుతున్నట్లు తెలిపారు. అయితే, ఇజ్రాయెల్ తన ప్రతిపాదనలను తిరస్కరించినట్లు చెప్పారు. హమాస్ ఉగ్రవాదులతో ఘర్షణను ఇజ్రాయెల్ ఇతర ప్రాంతాలకూ విస్తరిస్తోందని, భద్రత పేరుతో తన దూకుడును సమర్థించుకుంటోందని అల్-షరా విమర్శించారు. తమ దేశం ఆ విధంగా ప్రవర్తించదని చెప్పారు. సిరియా భూభాగం నుంచి టెల్‌అవీవ్ తన బలగాలను ఉపసంహరించుకోవాలని, 1974 యుద్ధ విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అమెరికా సైతం ఇందులో పాల్గొంటోందని తెలిపారు.

**భారత్‌కు.. త్వరలో 40వేల ఇజ్రాయెల్ 'లైట్ మెషిన్ గన్స్'!**

గత ఏడాది డిసెంబరులో బషర్ అల్ అసద్ ప్రభుత్వ పతనం అనంతరం.. దక్షిణ సిరియాలో కొంత భాగాన్ని ఇజ్రాయెల్ తన అధీనంలోకి తీసుకుంది. సిరియా నుంచి ఉగ్రవాదులు ఈ ప్రాంతంలోకి చొరబడకుండా నిరోధించేందుకు ముందస్తు చర్యగా 400 చదరపు కిలోమీటర్ల బఫర్ జోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. సిరియన్ సైనిక స్థావరాలపై వందలాది వైమానిక దాడులూ చేపట్టింది. అయితే, సిరియా వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇజ్రాయెల్‌కు సూచించారు.

### సునాయన విజయం..

## సిరీస్ టీమిండియాదే!

నాలుగో క్రికెటర్‌గా రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్(34,357 పరుగులు), విరాట్ కోహ్లీ(27,910 పరుగులు), రాహుల్ ద్రవిడ్(24,064 పరుగులు) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. మరోవైపు హిట్‌మ్యాన్‌కు విశాఖలో ఇది మూడో హాఫ్ సెంచరీ కావడం విశేషం. రోహిత్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు పూర్తి చేశాడు. భారత్ తరఫున 50 అంతర్జాతీయ సెంచరీలు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. అతడికి ముందు సచిన్(100), విరాట్(83) ఉన్నారు. వన్డేల్లో ఇండియాలో రోహిత్.. 5వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.

ఫార్మాట్ల వారీగా..

రోహిత్ శర్మ తన కెరీర్‌లో 500 కంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు(505) ఆడిన ఐదో భారత ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ ముందు సచిన్, విరాట్, ధోనీ, ద్రవిడ్ ఉన్నారు. పరుగుల ఫార్మాట్ వారీగా చూస్తే.. వన్డే క్రికెట్‌లో 33 సెంచరీలతో 11,450o పరుగులు సాధించి భారత్ తరఫున మూడో అత్యధిక రన్-గెటర్‌గా ఉన్నారు. టెస్టుల్లో ఆయన 12 సెంచరీలతో 4,301 పరుగులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డు స్థాయిలో 5 సెంచరీలతో 4,231 పరుగులు నమోదు చేశారు.

### ఈ ప్రభుత్వ హయాంలోనే

## ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..

ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. "పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం" అని సీఎం అన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

### ఇండిగో విమానాల రద్దు..

## అందుబాటులో ప్రత్యేక రైళ్లు

ఉన్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు 37 రైళ్లకు 116 కోచ్‌లు అదనంగా జోడించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు అదనపు బోగీలతో నడుస్తున్నాయి.

ప్రయాణికులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం: కేంద్ర మంత్రి పెమ్మసాని

ఇండిగో విమానాల రద్దుపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారని.. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. విమానాల రద్దు కారణాలపై దర్యాప్తు చేస్తామన్నారు. బాధిత ప్రయాణికులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

## రూ.10కోట్లతో రహదారుల అభివృద్ధి

సాయంత్రం మంత్రి వర్యులు నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నెల 9, 10 తేదీలలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రివర్యులు మచిలీపట్నం నియోజకవర్గం రానున్నారన్నారు. వారి సమక్షంలో నియోజకవర్గంలో చిన్నాపురం, కోన, కమ్మవారిపాలెం, తాళ్లపాలెం తదితర ప్రాంతాల్లో 10 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించుటకు అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.నిన్నటి శుక్రవారం రోజున మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం ఉండడంతో శనివారం నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో సంవత్సరన్నర కాలంలో దాదాపు 2,264 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని దాదాపు పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే ఆన్లైన్లో 208 అర్జీలు రాగా వాటిని కూడా దాదాపు పరిష్కరించడం జరిగిందన్నారు. పరిష్కారం కానివి మరలా తెరచి డాష్ బోర్డులో ఉంచి తగిన చర్యల కోసం సంబంధిత అధికారులకు ప్రజలకు మెరుగైన పరిష్కారం లభించేలా చూస్తున్నామన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయన్నారు చాలామంది టిడ్కో గృహాలు కావాలని కోరుతున్నారన్నారు. జి ప్లస్ త్రీ గృహాలు పేదవారికి ఉపయోగపడే చాలా మంచి పథకం అన్నారు. ఇప్పటికే కొంతమందికి ఆ గృహాల అవకాశం కల్పించామని అన్నారు. నియోజకవర్గం లో 6 వేల గృహాలు ఉన్నాయని పునాది స్థాయిలో నిలబడిన వాటిపై జీవన మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని, అందులో 4 నుంచి 5 వేల గృహాలు త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని గతంలో తమ గోడు వినే నాథుడు లేరని, తాను గాని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చేస్తామని సంవత్సరానికి 35వేల కోట్ల రూపాయలు పింఛన్ల కింద 64 లక్షల మందికి అందిస్తున్నామని, అర్హుల పింఛన్లు తొలగించరని స్పష్టం చేస్తూ వారు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా కొత్తవారికి ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వారికి, దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేయాల్సి ఉందని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం ప్రతిష్టాత్మక కార్యక్రమమని, నూటికి నూరు శాతం విజయవంతం అయిందన్నారు. దీనివలన విద్యార్థుల స్థితిగతులను, భవిష్యత్తు తీర్చిదిద్దుటకు పాఠశాల మౌలిక వసతులు తెలుసుకునేందుకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకున్నామని రైతులతో చర్చించామని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మిల్లర్లకు ధాన్యం తోలిన 24 గంటల్లోనే రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. నియోజకవర్గం జిల్లా రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం నుండి రేపల్లె మీదుగా దక్షిణ భారతదేశం కలుపుతూ రైల్వే మార్గం సుగమమయ్యిందని కేంద్ర మంత్రితో మాట్లాడామని ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక కూడా తయారైందన్నారు. త్వరలో పార్లమెంటులో కూడా ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనిత, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు వెంకటస్వామి, ఇలియాస్ భాష పలువురు అర్జీదారులు పాల్గొన్నారు.

### తమిళనాడులో

## రోడ్డు ప్రమాదం...

అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని తీవ్రంగా గాయపడిన ఎనిమిది మందిని చికిత్స నిమిత్తం రామనాథపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరో అయ్యప్ప భక్తుడు మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. వీరంతా శబరిమలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ముగ్గురిని ఏపీలోని విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస వాసులుగా గుర్తించారు. మరొకరిని గజపతినగరం మండలం మరుపల్లివాసిగా గుర్తించారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోంమంత్రి అనిత**

రోడ్డు ప్రమాదంలో విజయనగరం వాసుల మృతి పట్ల హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను త్వరితగతిన కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్లి తిరిగివస్తుండగా ప్రమాదం జరగడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

### శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా

## జగన్ వ్యాఖ్యలు

మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందాం అని చూసిన జగన్, పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం ఘోరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దొంగతనాన్ని కూడా తప్పు కాదు అని చెప్పే వాళ్లను ఏమనాలని ప్రశ్నించారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్మెంట్ అంటూ వ్యాఖ్యాలా అని ఆక్షేపించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తాను అంటూ సమాజానికి ఏం చెప్తున్నారని నిలదీశారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు వెనక్కి కట్టాడు కదా, తప్పేముంది అని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నాడని మండిపడ్డారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని గుర్తుచేశారు.

**దొంగలతో సెటిల్మెంట్ ఏంటి?**

శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోను భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుందన్న చంద్రబాబు.. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్ చేశాం అని తేలిగ్గా మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి అని ప్రశ్నించారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లోను తీవ్ర ఆవేదన కనిపిస్తోందన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవుడి హుండీలో చోరీని సెటిల్ చేయటానికి జగన్ ఎవరని నిలదీశారు. కోట్ల మంది భక్తులు విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా అని మండిపడ్డారు.

**చుక్క పాలు లేకుండానే నెయ్యి..**

"చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది" అని సీఎం గుర్తుచేశారు.

## రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి :

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ు% ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనులకు జీవనోపాధి

## మార్గాలు పెంచాలి

అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్‌గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న శ్రీ సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

**ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లపుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రివర్యుల వద్ద చర్చించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 07 డిసెంబర్ 2025




www.viswamvoice.com

ఆదిత్య స్కూల్ గొల్లగూడెం

## విద్యార్థుల ప్రతిభ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్- 2025 పోటీల్లో అమలాపురం, గొల్లగూడెం ఆదిత్య పాఠశాల విదార్థులు వరుసగా 4వ సారి తమ సత్తాను చాటు కుంటూ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆదిత్య' గొల్లగూడెం పాఠశాల విద్యార్థులే ఈ పోటీల్లో వరుసగా 2022, 2023,2024, 2025 సంవత్సరాలలో మొదటి స్థానాన్ని నిలుపుకుంటూ ప్రతి సంవత్సరం 2 లాప్ టాప్ లు గెలుచుకుంటూ ఇప్పటికి 8 లాప్ టాప్ లను కైవసం చేసుకున్నారు.. 2025 వ సంవత్సరంలో 10 వతరగతికి చెందిన కె.అశ్విన్, యు.జోషువా ఈ పోటీలో పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో పోటి పడి విజయాన్ని సొంతం చేసుకుని 2 లాప్ టాప్ లు గెలుచుకున్నారు. వరుసగా 4వ సారి రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటిలో విజయ దుందుభిని మ్రోగించిన గొల్లగూడెం, ఆదిత్య పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్. శేషారెడ్డి , డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి , విద్యార్థులు చూపిన అంకితభావం, క్రమశిక్షణ,పోటీ స్ఫూర్తిని, విజేతలను వారి కృషిని అభినందించారు. ఈ విజయం, సంస్థ అనుసరిస్తున్న విద్యా సామర్థ్యాలు, విలువలను ప్రతిబింబిస్తుందని పేర్కొ న్నారు. ఆదిత్య గొల్లగూడెం బ్రాంచ్ లో 4 సంవత్సరా లుగా విజయ పరంపర కొనసాగుతుందని, ఇక పై కొనసాగుతూ ఈ విజయం చిరస్థాయిగా నిలవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కె. లక్ష్మీదేవి, ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో యువ విజేతలు ప్రకాశిస్తూనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయం పాఠశాల విజయాలకు మరో గర్వకారణమైన మైలురాయిని జోడిస్తుంది. విద్యార్థులకు నిరంతర ప్రేరణను అందించినందుకు పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులకు విజేతలు కృతజ్ఞతలు తెలిపారు.

5 నెలల విరామం అనంతరం

## తిరిగి ప్రారంభమైన అన్నదాన భవనం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పెళ్లిళ్ల వెంకన్న ఆలయంలో ప్రతీ శనివారం నిర్వహించే అన్నదానానికి సంబందించిన నూతన భవనం 5 నెలల విరామం అనంతరం తిరిగి ప్రారంభం అయ్యింది.దీనిని అల్లవరానికి చెందిన బండిగుప్తాపు పాండురంగ ధనసహాయంతో 2024 మర్చి 17న నిర్మాణం పూర్తిచేసారు.అప్పటినుండి సుమారు ఏడాదికాలంగా బఫే పద్దతిలో అన్నదానం నిర్వహించేవారు 5నెలల క్రితం ఈ భవనంలో అన్నదానాన్ని నిలిపేసారు. గడిచిన కార్తీకమాసంలో భక్తులు భోజనాలు చెయ్యడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనగ స్థానికులు ఈ విషయాన్నీ దేవస్థాన ఈఓ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఈఓ చొరవ చూపి త్వరిత గతిన పనులు పూర్తిచెయ్యాలని ఆదేశించారు వెంటనే ధాత ముందుకు వచ్చి గ్రానైట్ తో బల్లలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి తిరిగి శనివారం ధాత బండిగుప్తాపు పాండురంగ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అన్నదాన భవనం తిరిగి ప్రారంభించడంపై స్థానికులు ధాత పాండురంగ కు, ఈఓ కుమార్ కు కృతజ్ఞతలు తెలియచేసారు.

## పోలీస్ వ్యవస్థకు హోంగార్డులు వెన్నెముక : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** హోంగార్డుల 63వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమలాపురం పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా వేడుకలు హోంగార్డుల సేవలు అభినం దనీయమని, పోలీస్ వ్యవస్థ బలోపేతంలో వారికి కీలక పాత్ర ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ కొనియాడారు. డిసెంబర్ 6, శనివారం నాడు 63వ హెూంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురంలోని జిల్లా పోలీస్ కార్యా లయం (డీపీఓ) నందు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ నిబద్ధతకు ప్రతీ కలు హెూంగార్డులు ఎలాంటి స్వార్థం లేకుండా, నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు అదనపు బలాన్ని అందిస్తున్నారని అన్నారు.

**సేవల విస్తృతి:** ట్రాఫిక్ నియంత్రణ నుండి మొదలుకొని, శాంతిభద్రతల పరిరక్షణ, కమ్యూనిటీ పోలీసింగ్, బందోబస్తు విధులు, అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు వంటి అన్ని విభాగాలలోనూ హెూంగార్డుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. **వ్యవస్థాపక నేపథ్యం:** 1946లో బొంబాయి రాష్ట్రంలో సివిల్ గార్డ్స్ పేరుతో ప్రారంభమైన ఈ వ్యవస్థ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించి, పోలీసు బలగాలకు ముఖ్యమైన సహాయకారిగా మారిందని ఆయన గుర్తు చేశారు.

**సంక్షేమానికి ప్రాధాన్యత:** జిల్లాలోని హెూంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ హెూంగార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పెరేడ్‌ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అంద జేశారు. అలాగే, ఉత్తమ సేవలు అందిం చిన సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏవి ఆర్‌పిబి ప్రసాద్ ,అమలాపురం డీఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్, డి సి ఆర్ బి సీఐ మురళికృష్ణ, ఆర్ఐ కోటేశ్వరరావు, ఆర్ఐ బ్రహ్మానందం, అమలాపురం పట్టణ సీఐ వీరబాబు, ఇతర పోలీస్ అధికారులు, హెూంగార్డులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకై

## మనమందరం పనిచేయాలి : చిర్ల



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ వారి వర్ధంతిని పురస్కరించుకుని రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి అమలాపురం నల్ల వంతెన వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**అమలాపురం రూరల్ / బండారులంక విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సంధర్భంగా బండార్లంక గ్రామ పంచాయతీ ఆవరణలో మహానేత విగ్రహానికి బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు పూలమాలలో వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా అన్ని వర్గాలకు హక్కులు, రక్షణ, అవకాశాలు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అపరిమితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన చూపించిన మార్గం నేటికీ సమాజ అభివృద్ధికి వెలుగుదారి అవుతుందని అన్నారు. అంబేద్కర్ ఆలోచనల సారాంశం చదువు, చట్టం, పోరాటమేనని గుర్తుచేస్తూ "మన పిల్లలకు మంచి విద్యనందిస్తే కేవలం కుటుంబం మాత్రమే కాదు, గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం, చివరికి దేశం గర్వపడేలా ఎదగగలరు. జ్ఞానం ద్వారానే మనం నిజమైన స్వేచ్ఛను సంపాదించగలం," అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కూడా ఆయన అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, సోదరభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పాలకవర్గ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం మాజీ పాలకవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి చింతా శంకరమూర్తి, బండి సుబ్బారావు, కొల్లి అంబేద్కర్, ఈతకోట రాజేష్, పిచ్చిక వెంకన్న, కాశిన బాబి, అడపా సోమరాజు, బళ్ళ చక్రవర్తి, కొండా సత్యనారాయణ రాజు, దంగేటి శ్రీరామ్, కొండా బ్రహ్మానందం, గోసంగి సూర్యనారాయణ, గంటి శ్రీను, పంచాయతీ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం పట్టణంలోని నల్లవంతెన వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, డి సి ఎమ్ ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, ఆర్ డి ఎస్ ప్రసాద్, కంకిపాటి గోపి, నల్లా శ్రీధర్, కల్వకోలను తాతాజీ, అశెట్టి ఆదిబాబు, లింగోలు పండు, పిండి రాజా, నాగ మానస, నల్లా అజయ్, భాస్కర్ల రామకృష్ణ, అబ్బాయి వెంకన్న, వలవల శివరావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులను పరిశీలించిన చైర్ పర్సన్ రాణి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణం 28వ వార్డులో నిర్మిస్తున్న సిసి డ్రైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.26 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులను పట్టణ అభివృద్ధి లో భాగంగా చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ శ్రీనివాస్, ఏఈ దాసరి పవన్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాసు, వైస్సార్సీపీ నాయకులు షేక్ ఆలీఖాన్ బాబా, యరమాటి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిజిహెచ్‌కు కార్డియాలజిస్ట్ నియామకానికి కృషి

### పలువురు రోగులను పరామర్శించిన మంత్రి సుభాష్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి హృదయ రోగ వైద్యుల నియమకానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఆయన పర్యటించి పలు వార్డులు సందర్శిం చారు. ఈ సందర్భంగా కార్డియాలజీ, జనరల్ సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న పలువురిని మంత్రి పరామర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లావణ్య కుమారిను వైద్యులు, ఆసుపత్రి నిర్వహణ విషయమై అడిగి తెలుసుకున్నారు. జిజిహెచ్ లో వైద్య సిబ్బంది కొరత ఉందని, ముఖ్యంగా గుండె వైద్య నిపుణులు నియా మకం లేక రోగులు ఇబ్బంది పడుతున్నట్లు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన వైద్యురాలు వ్యక్తి గత కారణాలతో రాజీనామా చేసి వెళ్లడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గుండె అత్యవసర వైద్యం దృష్ట్యా వైద్యుల నియామకానికి చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి సుభాష్ స్పందిస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా కార్డియాలజిస్ట్ నియామ కానికి కృషి చేస్తానన్నారు. ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, ఆసుపత్రి పరిపాలనాధికారి ఎం.శ్రీధర్, సిఎస్ ఆర్ఎంఓ కోమలి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి కార్డియాలజీ ఐసీయూలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కుటుంబ సభ్యులను, సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్న పి.గన్నవరంకు చెందిన జర్నలిస్ట్ విత్తనాల నాగకిషోర్‌లను మంత్రి సుభాష్ పరామర్శించారు.

## అముడా చైర్మన్ అధ్యక్షతన బిపి ఎస్-2025 స్కీముపై అవగాహన




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామపంచాయతీలలో అనుమతి లేకుండా నిర్మాణము చేసిన భవనాలు, ప్లానుకు భిన్నముగా నిర్మించిన భవనాలకు పీనల్ అమౌంట్ చెల్లించి క్రమబద్ధీకరించుకొనుటకు బి పి ఎస్ -2025 స్కీమును ప్రకటించారు, మన జిల్లాలోని, 'అముడా' పరిధిలో గ్రామపంచాయతీలలోని అనధికార భవన యజమానులు ఈ బి.పి.యస్-2025 స్కీమ్ ను వినియోగించుకొని వారి భవనములను క్రమబద్ధీకరణ చేసుకోవాలని "అముడా" చైర్ పర్సన్ అల్లాడ స్వామినాయుడు కోరారు. శనివారం "అముడా" కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన లైసెన్స్ సర్వేయర్లకు ఈ బి.పి.స్ 2025. పదకముపై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ప్లానింగ్ ఆఫీసర్ ఏ సత్యమూర్తి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ పి.ఉమా మహేశ్వరరావు, ఏ.ఓ. వి.ఎస్.చిట్టిబాబు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు.

అసమానతలు లేని సమాజం కోసం

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి

అంబేద్కర్ బోధనలు భారత ప్రజాస్వామ్యపు పునాది

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఇచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అయన బోధనలు భారత ప్రజాస్వామ్యపు పునాదనీ విద్యా హక్కు, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయునికి దిశా నిర్దేశమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. అంబేద్కర్ చేసిన మహత్తర సేవలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, రాజ్యాంగ పరిరక్షణపై అంకితభావంతో పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ బోధనలు భారత ప్రజా స్వామ్యపు పునాది. విద్యా హక్కు, మహిళా సాధికా రత, సామాజిక సమాన త్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడి జీవితానికి దిశా నిర్దేశమన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, సమానత్వం కోసం పోరాడిన యుగ పురుషుడని కీర్తించారు. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో సమాజంలో కుల వివక్షతను తొలగించి సామాజిక ప్రజాస్వామ్యం సాధించాలని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఆశయాలు కార్యాచరణలో పెట్టాలని పోరాటం చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువత స్ఫూర్తి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లి వివేకానంద, గుత్తుల సాయి, తాడి నరసింహా రావు, చిల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మానవ మహనీయుడు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలో అంబేద్కర్ వర్ధంతి 69 వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అంబాజీపేట స్థానిక బస్టాండ్ వద్ద ఉన్నా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశానికి దశాదిశా నిర్దేశించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ పొందాలని ఆశించిన ఏకైక మహర్షి. పేదలు, బడుగు బలహీన వర్గాలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఎవరూ బాధలు పడకూడదనే మహద్భావంతో ఆయన తన విద్యను ఆయుధంగా మార్చుకున్నారు అని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో , ప్రభుత్వం హై స్కూల్స్ లో ఎంపీపీ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా అన్ని వర్గాలకు హక్కులు, రక్షణ, అవకాశాలు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అపరిమితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన చూపించిన మార్గం నేటికీ సమాజ అభివృద్ధికి వెలుగుదారి అవుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కూడా ఆయన అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, సోదరభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన

# మహనీయులు అంబేద్కర్ : చైర్ పర్సన్ రాణి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** నిమ్న వర్గాలకు రిజర్వేషన్లు అందించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు డాక్టర్ బి అర్ అంబేడ్కర్ అని మున్సిపల్ చైర్ పర్సన్ రాణి పేర్కొన్నారు.భారతరత్న అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతినీ పురస్కరించుకొని పట్టణ పరిధిలోని 8, 9, 11 వార్డులలో, కరాచీ జాతీయ నాయకుల సెంటర్లోని అంబేద్కర్ విగ్రహాలకు ఆహ్వాన కమిటీ కన్వీనర్ 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, వైయస్ఆర్సీపీ నాయకులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనేక వర్గాలకు రిజర్వేషన్లు అందించి వారి అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగనిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరంగా ఆయన్ని అభివర్ణించారు. ఆర్థిక రాజకీయ విద్యా రంగాల్లో సామాన్య ప్రజలు ముందుకు సాగాలని ఆయన ఆశయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ కనికెళ్ల పల్లవి ప్రసాద్, 28వ వార్డు నాయకుడు మొండి మురళి, 29 వ వార్డు కౌన్సిలర్ పట్టణ వైసిపి అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, పదో వార్డు మాజీ కౌన్సిలర్ కొల్లు వరలక్ష్మి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కొడమంచిలి వేణు భాస్కర్, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ ఆలీ ఖాన్ బాబా, తాతపూడి సురేష్ దార్ల, అబ్రహం, గునిపే అఖిల్, మందపల్లి లాజర్, చాపల సత్తయ్య, మందపల్లి సుధాకర్ రావు, గుమ్మడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### వేమవరంలో పిఎసిఎస్ నూతన భవనాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పీటీసి పందిరి శ్రీహరి,అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, ఆర్డిఎస్ ప్రసాద్, కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, సుధా చిన్న, నాగమానస, లింగోలు పండు, గోపి తదితరులు పాల్గొన్నారు. స్థల దాత దివంగత ఇళ్ల ధర్మ రాజు (ఎంపిపి భాగ్యలక్ష్మి )కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

## ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి ఆయన టీడీపీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ గా పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు యువతలో మరింతగా వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చ నాగు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మల్లిపూడి గణేష్, జొన్నపల్లి సూర్యారావు, బుంగ సంజయ్, 7వ వార్డు కౌన్సిలర్ సవరపు సతీష్, మోరంపూడి సుబ్రహ్మణ్యం, గనిశెట్టి బాబి, చుండ్రు రాంబాబు, పాలచర్ల శిరీష్, పిల్లా తాతాలు, వాకచర్ల గుప్తా, బండి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

### కోనసీమలో కాంగ్రెస్ పార్టీకి

# పూర్వ వైభవం ఖాయం

## ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అఖిలేష్ శుక్లా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురంలో భారీ ప్రదర్శన (ర్యాలీ) జరిగింది. జిల్లాలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, రాజ్యాంగ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ర్యాలీ అఖండ విజయం సాధించింది. ర్యాలీకి రామచంద్రపురం ఇన్ఛార్జి కోటా శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఉదయం 11:00 గంటలకు అమలాపురం క్లాక్ టవర్ నుండి ప్రారంభమైన ర్యాలీ, వేలాది మంది యువ కార్యకర్తల ఉత్సాహభరితమైన నినాదాల మధ్య పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి ప్రెస్ క్లబ్ వద్ద ముగిసింది.

**యువశక్తిపై అఖిలేష్ శుక్లా హర్షం**

ర్యాలీ అనంతరం ప్రెస్ క్లబ్ నందు జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అఖిలేష్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ర్యాలీకి హాజరైన యువత, కార్యకర్తల అపూర్వ స్పందన చూసి ఆయన తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. “కోనసీమ జిల్లాలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణ ఈ ర్యాలీ ద్వారా స్పష్టమైంది. యువతలో కనిపిస్తున్న ఈ నూతన శక్తి, ఉత్తేజం పాత వైభవాన్ని గుర్తు చేస్తున్నాయి,” అని శ్రీ శుక్లా పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చింది,” అని ధీమా వ్యక్తం చేశారు.జిల్లా సమస్యలపై దృష్టి, అధిష్టానం కార్యాచరణ సమస్యలపై పోరాటం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నెలకొన్న యువత నిరుద్యోగం, రైతుల వ్యవసాయ కష్టాలు, ప్రాజెక్టుల నిర్మాణం లేకపోవడం వంటి కీలక సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పూర్తి అవగాహనతో ఉందని శుక్లా తెలిపారు. వీటి పరిష్కారం కోసం యూత్ కాంగ్రెస్ అలుపెరగని పోరాటం చేస్తుందని ప్రకటించారు. పార్టీ బలోపేతం: రాష్ట్రంలో, ముఖ్యంగా కోనసీమ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని శుక్లా ప్రకటించారు. జిల్లాలో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని చేపట్టడానికి, అన్ని స్థాయిల్లోనూ కమిటీలను క్రియాశీలకం చేయడానికి అవసరమైన కార్యాచరణను త్వరలో అమలు చేస్తామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోనసీమ ప్రజల ఆశాజ్యోతిగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు అరిగెల అరుణకుమారి, మల్లిపూడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, అమలాపురం పార్లమెంట్ ఇన్ఛార్జ్ జంగా గౌతం, ఏఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ, సమావేశం విజయవంతం కావడంలో కోటా శ్రీనివాసరావు పర్యవేక్షణ, జిల్లా యూత్ కాంగ్రెస్ కృషి అభినందనీయం అని నాయకులు పేర్కొన్నారు.

### దివ్యాంగుల ఉన్నతే ధ్యేయంగా..

# అందుతున్న సంక్షేమం అభినందనీయం

## దివ్యాంగ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దశాబ్ద కాలంగా అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక ద్వారా స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు రాజకీయ అవకాశం కల్పించాలని రాష్ట్రస్థాయిలో చేస్తున్న పోరాటం ఫలించిందని దివ్యాంగ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వెంటూరు గ్రామంలో గురువారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడు వరాలు ప్రకటించారని, ఈ ప్రకటనలలో భాగంగా దివ్యాంగులను ఎక్స్ అఫిషియో సభ్యులుగా నియమిస్తామని చేసిన ప్రకటనతో తమ కళ నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, అమరావతిలో దివ్యాంగ భవన్ నిర్మాణం , వినికిడి లోపం ఉన్నవారికి డిగ్రీ కాలేజ్ వంటి వరాలు దివ్యాంగులు ఉన్నతికి దోహద పడతాయని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రోజూ మూడు ఖర్జూరాలను తిన్నా చాలు..

## అనేక లాభాలు కలుగుతాయి.. రోజూ వీటిని తినడం మరిచిపోకండి..!

ఖర్జూరాలను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. వీటితో పలు పానీయాలను తయారు చేసి కూడా తాగుతుంటారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఖర్జూరాలను నేరుగా కూడా తినవచ్చు. అయితే వీటిని ఎప్పుడో ఒకసారి తింటారు కానీ రోజూ తినరు. కానీ వాస్తవానికి ఖర్జూరాలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ 3 ఖర్జూరాలను తింటున్నా చాలు అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. ఖర్జూరాలు మనకు అనేక పోషకాలను అందిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖర్జూరాలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. అలాగే ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**తక్షణ శక్తికి..**

ఖర్జూరాలలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సూక్రోజ్ ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అందువల్ల ఖర్జూరాలను తింటే వెంటనే యాక్టివ్ గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు జరుగుతుంది. మళ్లీ ఉత్తేజంగా



పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. ఖర్జూరాల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. వీటి వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో ఉండే మెగ్నిషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల కండరాల నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి.

**నాడీ మండల వ్యవస్థకు..**

ఖర్జూరాల్లో ఉండే మెగ్నిషియం నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. మెడ, భుజాల నొప్పులు తగ్గిపోతాయి. వీటిల్లో అధికంగా ఉండే కాపర్, మాంగనీస్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఖర్జూరాల్లో అనేక రకాల బి విటమిన్లు సైతం ఉంటాయి. అలాగే ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్ వంటి యాంటీ ఆక్సిడెంట్లను కూడా అధిక మొత్తంలో పొందవచ్చు. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారించవచ్చు. ఖర్జూరాలను తినడం వల్ల పొటాషియం అధిక మొత్తంలో లభించి బీపీ నియంత్రణలో ఉండడమే కాకుండా వీటిల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

ఖర్జూరాలను తింటే క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, కాపర్, మాంగనీస్ పెద్ద మొత్తంలో లభించి ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. గర్భిణీలు డెలివరీకి ముందు కొన్ని రోజుల పాటు ఖర్జూరాలను తింటుంటే సుఖంగా ప్రసవం అవుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. అయితే దీనికి గాను మహిళలు తమ వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది. వైద్యుల సలహా ప్రకారం వారు ఖర్జూరాలను తినాల్సి ఉంటుంది. ఇక ఖర్జూరాలను రోజుకు 3 వరకు తింటే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అదే వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసేవారు అయితే మరో 2 ఖర్జూరాలను అధికంగా తినవచ్చని అంటున్నారు. ఇలా ఖర్జూరాలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.





# వ్యానులో 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమ రవాణా



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కె.నాగేశ్వర రావు, రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫో ర్స్మెంట్ అధికారి, ఏలూరు వారికి రేషన్ బియ్యం అక్రమముగా రవాణా జరుగు చున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం వారి ఆదేశాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా, పెనుమంట్ర మండలంలో విజిలెన్సు, రెవిన్యూ మరియు పౌర సరఫరా అధికారులు సంయుక్తంగా తనికీ చేస్తుండగా ఆలమూరు గ్రామం వద్ద ఏపి 39 డబ్ల్యూ కె 2929 నెంబర్ గల టాటా ఇంట్రా పికప్ వ్యాను ఆపగా వ్యానులో 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుచున్నట్లుగా గుర్తించి, వాహనం ఓనర్ మరియు డ్రైవర్ అయిన మూరాల సతీష్ను ప్రశ్నించగా, ఆతను ఆ బియ్యం భీమవరంనకు చెందిన తోట సురేష్ భీమవరం పరిసర ప్రాంతాలలో కిలో రు.20/-లు కు కొనుగోలు చేసి వాటిని ఆలమూరుకు చెందిన గుడిమెట్ల నాగేంద్రరెడ్డి కి కిలో రు.22/-లుకు అమ్ముచున్నట్లుగా తెలియ చేసారు. ఈ తనికీలో రు.1,60,000/లు విలువ కలిగిన బియ్యం, రు.7,80,000/-లు విలువ కలిగిన వాహనం వెరసి మొత్తం రు.9,40,000/-లు విలువ కలిగిన సొత్తును సీజ్ చేసి ఓనర్, డ్రైవర్ అయిన మూరాల సతీష్, తోట సురేష్, డ్రై గుడిమెట్ల నాగేంద్రరెడ్డి అను వార్ల పై నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం వారిపై కేసు నమోదు చేయడమైనది.2 ఆలమూరు గ్రామం వద్ద ఏ పి 39 యూ యన్ 8128 నెంబర్ గల అశోక్ లైలాండ్ బడా దోస్త్ వ్యాను ఆపగా వ్యానులో 50 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుచున్నట్లుగా గుర్తించి, డ్రైవర్ అయిన కుడిపూడి సూర్య దుర్గా గణేష్ ను ప్రశ్నిoచగా, ఆతను ఆ బియ్యం నరసాపురం నకు చెందిన అధికారి ఏసు నరసాపురం పరిసర ప్రాంతాలలో కిలో రు.20/-లు కు కొనుగోలు చేసి వాటిని ఆలమూరుకు చెందిన గుడిమెట్ల నాగేంద్రరెడ్డి కి కిలో రు.22/-లు కు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు. ఈ తనికీలో రు.2,00,000/లు విలువ కలిగిన బియ్యం, రు.3,47,805/-లు విలువ కలిగిన వాహనం వెరసి మొత్తం రు.5,47,805/-లు విలువ కలిగిన సొత్తును సీజ్ చేసి డ్రైవర్ అయిన కుడిపూడి సూర్య దుర్గా గణేష్, అధికారి ఏసు, గుడిమెట్ల నాగేంద్రరెడ్డి, వ్యాను ఓనర్ ప్రతివాడ లక్ష్మి దుర్గ అను వార్ల అను వార్ల పై నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం వారిపై కేసు నమోదు చేయడమైనది.3 మార్టేరు గ్రామం వద్ద ఏ పి 39 టి యాక్స్ 7017 నెంబర్ గల టాటా ఇంట్రా పికప్ వ్యాను వ్యాను ఆపగా వ్యానులో 35 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుచున్నట్లుగా గుర్తించి, డ్రైవర్ అయిన జక్కంసెట్టి శ్రీనివాస్ ను ప్రశ్నిoచగా, ఆతను ఆ బియ్యం అత్తిలి కి చెందిన ఇర్రి గౌరి శంకర్ అత్తిలి పరిసర ప్రాంతాలలో కిలో రు.18/-లు కు కొనుగోలు చేసి వాటిని కిలో రు.20/-లు కు అమ్ముటకు రావాణా చేస్తున్నట్లుగా తెలియచేసారు. ఈ తనికీలో రు.1,40,000/లు విలువ కలిగిన బియ్యం, రు.4,26,000/-లు విలువ కలిగిన వాహనం వెరసి మొత్తం రు.5,66,000/-లు విలువ కలిగిన సొత్తును సీజ్ చేసి డ్రైవర్ అయిన జక్కంసెట్టి శ్రీనివాస్, ఇర్రి గౌరి శంకర్, మరియు వ్యాను ఓనర్ బాదరాల నాగరాజు అను వార్ల పై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం వారిపై కేసు నమోదు చేయడమైనది. ఈ తనికీ నందు విజిలెన్సు యస్ ఐ కె నాగరాజు మరియు రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు పాల్గొనడం జరిగినదని తెలియజేశారు.

### దేశానికి దశ, దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి

# బాబా సాహెబ్ అంబేద్కర్ : ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగం దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంది. కొత్తపేటలో జరిగిన డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. నవ భారత రాజ్యాంగ నిర్మాత,రాజ్యాంగ కోవిదులు, ప్రపంచంలో గొప్ప మేధావి, తత్వవేత్త, దేశానికి దిశ,దశా నిర్దేశం చేసిన మహానుభావులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ మరియు పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డా. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగం, చూపించిన మార్గం నిత్య అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం మనదేశంలో పరిఢవిల్లుతుందంటే అందుకు డా.బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప, చెక్కుచెదరని రాజ్యాంగాన్ని ఆయన మనదేశానికి అందించారని కీర్తించారు. భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్న ఈ దేశంలో ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయంటే అందుకు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మార్గదర్శిగా నిలిచిందన్నారు. బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా 2047కి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని వికసిత భారత్ పేరుతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ ప్రయతిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాని కృషితో ఆర్థికరంగంలో ప్రపంచంలోనే మూడో స్థానానికి భారత్ చేరిందన్నారు. దేశంలో గొప్ప రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ,ప్రజాస్వామ్య విలువలతో ముందడుగు వేస్తే మనం కన్న కలలన్నీ నిజం చేసుకోగలుతామని తెలిపారు. రాజ్యాంగ విలువలతో పనిచేస్తే దేశం, రాష్ట్రం, గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించకపోతే అరాచకం వస్తుందని,నియంతృత్వం వస్తుందని, అరాచకం ప్రబలుతుందని అన్నారు. ఏ ప్రభుత్వమైతే రాజ్యాంగాన్ని మీరి నియంతృత్వంతో ప్రవర్తిస్తుందో వారిని గద్దె దింపే అవకాశం అంబేద్కర్ అందించారని, రాజ్యాంగ విలువలను పాటించే ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు. తనను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన దళిత ఐక్యవేదిక మొదలైన సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా

# మొదటి వార్షికోత్సవ వేడుకలు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఘనంగా ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యూనియన్ మొదటి వార్షికోత్సవం గురువారం అమలాపురంలో మేధా గార్డెన్స్ లో యూనియన్ ప్రస్తుత ప్రెసిడెంట్ సానబోయిన వీరభద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి సీనియర్ డివిజనల్ మేనేజర్( ఎస్ డి ఎమ్) సత్యనారాయణ సాహూ, డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ కే వెంకటేశ్వర్లు, డివిజన్ సేల్స్ మేనేజర్ ఎస్ ఎస్ ఎస్ శర్మ అతిథులుగా విచ్చేశారు ఎస్ డి ఎమ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత నెల నవంబర్ 24 వ తారీకు జోనల్ డివిజన్ పిలుపుమేరకు గ్రీన్ ఛానల్ మెగా డే కార్యక్రమాన్ని నిర్వహించగా డివిజన్లో అత్యధిక పాలసీలు చేసినా అమలాపురం బ్రాంచ్ మొదటి స్థానంలో నిలబెట్టిన ఏజెంట్స్ కు, ఆఫీస్ సిబ్బందికి స్టాప్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఎం ఎం కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోనసీమ జిల్లా వ్యాపారానికి మంచి పొటెన్షియల్ ప్రదేశం కొబ్బరి అధిక దిగుబడుతూ తో వ్యాపార అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలియజేశారు సేల్స్ మేనేజర్ శర్మ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఆర్థిక అవసరాలకు తగిన విధంగా ఎల్ఐసి ప్రవేశపెట్టిన నూతన పథకాలను ఆయన వివరించారు ప్రస్తుత ప్రెసిడెంట్ గా ఉన్న వీరభద్రరావు డివిజన్ ప్రెసిడెంట్గా ఎన్నుకోబడ్డారు ఆయన స్థానంలో అయినవిల్లి నాగేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉన్న అయినవిల్లి నాగేంద్ర కుమార్ బ్రాంచ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావటంతో ఆయన స్థానంలో కేత వీరస్వామినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరిద్దరూ ఏవోఐ సౌత్ సెంట్రల్ జోన్ స్టేట్ డివిజన్ బ్రాంచ్ నాయకుల ఆధ్వర్యంలో నూతన బాధ్యతలు స్వీకరించారు ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ నాయకులు పి.ఎల్ నరసింహారావు మాట్లాడుతూ యూనియన్ చేసిన పోరాటాలను సాధించిన విజయాలను ఆయన తెలియజేశారు ఎల్ఐసి ఏవో ఐ స్టేట్ ప్రధాన కార్యదర్శి జి రవి కిషోర్ మాట్లాడుతూ ఏవో యూనియన్ చేసిన పోరాటం ఫలితంగా ఈ మధ్యన రద్దయిన జీఎస్టీ ని ఎత్తివేయడం లో ఏవో ఐ చేసిన పోరాటాలు ఫలితంగా సాధించిన విజయం అని తెలియజేశారు అలాగే గత నెల నవంబర్ 24 తారీఖున అత్యధిక పాలసీలు చేసిన వారికి ప్రథమ ద్వితీయః తృతీయ బహుమతులను ఎస్ డి ఎమ్ చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏజెంట్స్ మిత్రులందరికీ లక్కి డిప్పు ఏర్పాటు చేసి అమలాపురం బ్రాంచ్ మేనేజర్ కే సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా లక్కీ డిప్ గెలుచుకున్న ఏజెంట్ కి బహుమతిని అందజేశారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అంబాజీపేట సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ బివియన్ రవీంద్ర కుమార్ అమలాపురం అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కే వెంకట మధుబాబు బ్రాంచ్ సీనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ రాజేంద్ర ఎస్ ఎస్ నాయుడు ఎన్ సుబ్రహ్మణ్యం బ్రాంచ్ ఆఫీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిలం శ్రీహరి పి ఆర్ కె అర్జున్ క్లాస్ వన్ ఆఫీసర్స్ శేషు ఏవో ఐ డివిజనల్ జనరల్ సెక్రెటరీ బల్ల రమేష్ కుమార్ అమలాపురం ఎల్ఐసి ఏ ఓ ఐ యూనియన్ కార్యదర్శి జీ వినాయకరావు సౌత్ సెంట్రల్ జోన్ ఈసిమెంబర్ ఎడ్ల ఆదినారాయణ స్టేట్ ఏవో ఐ కౌన్సిల్ మెంబర్ శీలం లంకేశ్వరుడు స్టేట్ ఏఓఐ ఈసీ మెంబర్ దొమ్మేటి శివ స్వామి మట్ట దుర్గాశ్రీనివాస్ గౌడ్ కడలి శ్రీనివాసరావు మద్ద సత్యనారాయణ బొక్క వెంకటేశ్వరావు కోరుమిల్లి మధు దునబోయిన దుర్గాదేవి బొంతు గంగాభవాని కట్టదుర్గ క్రియ సుబ్రహ్మణ్యం మరియు అధిక సంఖ్యలో ఏజెంట్స్ పాల్గొన్నారు యూనియన్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు

### ముత్యాల చినస్వామిని పరామర్శించిన

# మాజీ జడ్పీటిసి ధర్నాల రామకృష్ణ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మాతృవియోగంతో బాధపడుతున్న టిడిపి నాయకులు ముత్యాల చిన స్వామిని మాజీ జెడ్పీటిసి ధర్నాల రామకృష్ణ పరామర్శించారు. చిన్న స్వామి మాతృమూర్తి ముత్యాల తులసి కృష్ణవేణి ఇటీవల మృతి చెందారు. కొత్తపేట పూర్వపు సమితి కో ఆప్షన్ సభ్యులుగా పంచాయితీ వార్డు మెంబర్గా తులసి కృష్ణవేణి పనిచేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి మాజీ జెడ్పీటిసి ధర్నాల రామకృష్ణ. గుబ్బల మూర్తి సంతాపం తెలియజేశారు.

### సమాజ సేవలో

# అక్షయ సేవా సంస్థ



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐ.పోలవరం మండలం భైరవపాలెం గ్రామానికి చెందిన చింత సీతకి సంవత్సరం క్రితం కడుపులో కంతి ఆపరేషన్ జరిగింది మళ్లీ పది రోజుల క్రితం పేగులకు పట్టేసి క్యాన్సర్ వల్ల ఇంకో ఆపరేషన్ జరిగింది వీళ్ల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000 రూపాయలు కే.పావని 1000. దండు ప్రోలు విజయ్ 1000, హరి ఫ్రెండ్ 500, మిరియాల సుబ్బరాజు 500 మొత్తం 13000 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా సీత మరిదికి ఇవ్వడం జరిగింది దీనికి సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేశారు.

# నేడు ద్వారపూడి రోడ్ మూసివేత



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ద్వారపూడి ఆర్ అండ్ బి రోడ్ మరమ్మతుల కారణంతో నేడు రాకపోకలు నిలిపి వేస్తారని అధికారులు తెలిపారు.ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మండపేట నుండి జెడ్ మేడపాడు వెళ్ళే రోడ్ లో తాపేశ్వరం శివారు, అర్తమూరు తూము వద్ద అర్ అండ్ బి కల్వర్టు పనులు చేస్తున్నారు. ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు ఆ రోడ్డు లో రాకపోకలు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నిలిపి వేస్తామని అధికారులు చెప్పారు. వేరే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని రూరల్ ఎస్ఐ కిషోర్ తెలిపారు.

# శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారికి విశేష అలంకరణ



### 3 కె డబ్ల్యు పిఆన్ గ్రిడ్ సోలార్ రూప్ ట్రాప్ పవర్ ప్లాంట్ సిస్టమ్ బహుకరణ

**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలీ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానంలి నకు కీ.శే. ర్యాలీ సుబ్బారావు జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మీ మాణిక్యాంబ మరియు పి వి వి సుబ్రహ్మణ్యం సుబ్బలక్ష్మి దంపతులు, చెన్నై వారు రూ.1,50,000/-లు విలువ గల3 కెడబ్ల్యుపి ఆన్ గ్రిడ్ సోలార్ రూప్ ట్రాప్ పవర్ ప్లాంట్ సిస్టమ్ ను సమర్పించియున్నారు. దాతలకు శ్రీ స్వామి వారి దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనదని కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

### ఆలయ అధికారులు వినియోగంలోకి

# దాతలు సమర్పించిన బ్యాటరీ వాహనాలను



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి భక్తుల రాకపోకలకు సౌకర్యం కల్పించేందుకు దాతలు సమర్పించిన బ్యాటరీ వాహనాలను ఆలయ అధికారులు వినియోగంలోకి తీసుకొచ్చారు. వాడపల్లి కొత్త వంతెన వద్ద నుంచి దేవాలయం వరకు భక్తులను ఈ వాహనాల ద్వారా సిబ్బంది నిరంతరాయంగా తరలిస్తున్నారు. శనివారం రోజుల్లో భక్తుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో, ఎవరూ ఇబ్బందులు పడకుండా ఈ సేవలను ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలియజేశారు.

### అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా

# జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నేడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మృతి చేసుకుంటూ కొత్తపేట బస్టాండ్ సెంటర్లో ఉన్న విగ్రహానికి పూలమాలలతో కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 10, 13న జరిగే కార్యక్రమానికి

# జిల్లాలో సమావేశం నిర్వహించిన చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తిచేసుకుని డిసెంబర్ 10వ తేదీన నియోజకవర్గాల నుండి జిల్లా హెడ్ క్వార్టర్ కి సంతకాలు చేయించిన ప్రతులను పంపడానికి మరియు డిసెంబర్ 13 వ తేదీన జిల్లా హెడ్ క్వార్టర్ నుండి తాడేపల్లి క్యాంపు కార్యాలయం కి ప్రతులను పంపడానికి ఈ రోజు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసం వద్ద జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి , దిశా నిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం ముఖ్య నాయకులు అందరూ కలిసి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయం వెళ్లి 10 మరియు 13వ తేదీన జరిగే కార్యక్రమం యొక్క ర్యాలీ మరియు మైక్ పర్మిషన్ కొరకు అప్లికేషన్ అందజేశారు. అలాగే జిల్లా ముఖ్యనేతలకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### వన్నె చింతలపూడి హైస్కూల్ నందు

# అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి (సమనస)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ప్రధానోపాధ్యా యులు గుబ్బల నాగ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాల బాబు చిత్రపటానికి పూలమాలలంకరణ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాలమాజీ చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ మెంబర్ పరమట బీమా మహేష్ సిద్ధార్థ యూత్ సభ్యులు పాల్గోనారు. ఈ సందర్భంగా బడుగు సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విశేషాలు గురించి పీస్వా యొక్క 28000 సైన్యాన్ని 500 మంది మెహర్లు 200 కిలోమీటర్ల నీరు ఆహారం లేకుండా ప్రయాణించి వారితో యుద్ధం చేసి గెలుపొందిన చరిత్ర కలిగిన మెహర్ జాతిలో పుట్టిన మహనీయుడు మన అంబేద్కర్ అని అంబేద్కర్ ఏ కులాలకు ఏ మతాల కో నాయకుడి కాదని అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతని ఒక యుగపురుషుడని ప్రపంచ మేధావి అని ప్రపంచ దేశాలన్నీ కొనియాడుతుంటే కుటిల రాజకీయవేత్తలు ఆయన స్థాయిని తగ్గించే విధంగా ఆయన్ని ఒక జాతి నాయకుడిగా చిత్రీకరిస్తున్నారు ఇది చాలా దుర్మార్గమైన చర్య అంబెడ్కర్ అస్పృశ్యత అంటరానితనం విపరీతంగా ఉన్న ఆనాటి కాలంలోనే ఎంతో ఉన్నత చదువులు చదివి భారతదేశానికి రాజ్యాంగంలో రాసే స్థాయికి ఎదిగిన అపర మేధావి ఆయన చివరి రోజున బుద్ధ అండ్ దమ్మ గ్రంథంలోని కొన్ని మార్పులు సూచిస్తూ తన భార్యతో ఇన్సులిన్ ఇంజక్షన్ చేయించుకుని నిద్రలోకి జారుకుని రాత్రి రెండున్నర మూడు గంటల మధ్య కాలంలో ఆయన మనందరినీ శోకసంద్రములో ముంచి పరమపదించడం జరిగింది. ఆయన వర్ధంతిని యావత్ భారతదేశం డిసెంబర్ 6న అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ మెంబర్ పరమట బీమా మహేష్ సిద్ధార్థ యూత్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు విద్యా కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు



### విద్యా ప్రమాణాల మెరుగుకు

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ముఖ్యం

**కాకినాడ భాజపా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్**
**అన్నవరం శ్రీసత్యదేవా విద్యా సంస్థల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్**



**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యా సంస్థల్లోనూ, విద్యార్థుల్లోనూ ప్రమాణాలు మెరుగుకు తల్లి, దండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం చాలా ముఖ్యమని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష పథకంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వీరవెంక సత్య దేవా జూనియర్ కళాశాల, సంస్కృతోన్నత పాఠశాలలో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ (మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్) కార్యక్రమాలను శుక్రవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. సత్యదేవా జూనియర్ కళాశాల సమావేశాలకు ప్రధాన అతిథిగా చిలుకూరి రామ్‌కుమార్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి రామ్ కుమార్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమాన్ని అభినందిస్తూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా వ్యవ స్థలో వినూత్నమైన మార్పులు తీసుకు రావడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు అందరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించాలని వారి తల్లి, దండ్రులను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యను అశ్రద్ధ చేయకుండా కళాశా లకు మంచి పేరు తీసుకు రావాలని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ పిలుపును ఇచ్చారు. సభకు అధ్యక్షులు, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అరుణ కుమారి మాట్లాడుతూ సత్యదేవా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్థానిక జూనియర్ కాలేజ్‌ను, గవర్నమెంట్ కాలేజీలకు సమానంగా గుర్తించాలని కోరారు. అలాగే సత్యదేవ జూనియర్ కళాశాలకు కూడా పాఠ్యపుస్తకాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసారు. దేవస్థానం పిఆర్వో అనకాపల్లి ప్రసాద్, శౌంఠి మూర్తి తదితరులు ప్రసంగించారు. అనంతరం త్రో బాల్ క్రీడలో విజేతలకు చిలుకూరి రామ్‌కుమార్ బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుంకర వర ప్రసాద్, పొన్నాడ సూరిబాబు, ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు, స్థానిక కూటమి నాయకులు బొమ్మిడి సత్య నారాయణ, మెరపల నరసయ్య, రాజాల చిట్టిబాబు, మద్దు వీరబాబు, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులూ అద్భుతాలు సృష్టించగలరు...

**దివ్యాంగులను చులకన భావంతో చూడొద్దు - శంఖవరం ఎంపీడీవో డి.కిషోర్**
**శంఖవరంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దివ్యాంగులను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం సరికాదని, వారిని చులకన భావంతో చూడొద్దని శంఖవరం ఎంపీడీవో డి.కిషోర్ హితవు పలికారు. దివ్యాంగులు కూడా అద్భుతాలును సృష్టించ గలరు. అందుకు హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్, థామస్ ఆల్వా ఎడిసన్ వంటి ఎందరో దివ్యాంగులు ఉదాహరణగా చెప్పుకోవచ్చునని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల 1లోని దివ్యాంగుల శిక్షణ శాల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడివో కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎన్నెన్నో సాహస కృత్యాలను సాధించారనీ, ఎన్నో రంగాల్లో అగ్రగామిగా రాణిస్తూ ఉన్నారనీ, గణనీయమైన ప్రగతిని సాధించి ప్రపంచ సకలాంగులు అందరికి ఆదర్శంగా నిలిచారని ఎంపీడీవో డి.కిషోర్ వివరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ... భవిత కేంద్రంలో ప్రతీ వారం చక్కని ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రత్యేక ఉపాధ్యాయులు ప్రత్యేక విద్యను అందిస్తున్నారు. వీటిని అవసరమైన ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని తల్లి, దండ్రులకు ఆయన సూచించారు. సమగ్ర శిక్ష పథకంలో భవిత కేంద్రంలో దివ్యాంగులైన పిల్లలకు బోధిస్తూన్న ప్రత్యేక విద్య, సాయంగా ప్రభుత్వం అందిస్తున్న అలవెన్సులు, అందిస్తున్న ప్రోత్సాహం గురించి కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు డి.బ్రహ్మానంద రావు, బి.నాగార్జున వివరించారు. ప్రత్యేక విద్యలో దివ్యాంగుల ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నతమైన వారుగా రూపొందిస్తున్న మంచి అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని హైస్కూల్ ఐయిడిఎస్ఎస్ ఉపాధ్యాయురాలు జి.స్వప్న పిలుపును ఇచ్చారు. పిల్లలకు ఉన్నత పాఠశాల స్థాయిలో అందిస్తున్న విద్యను గురించి వివరించారు. అనంతరం అధికారుల చేతుల మీదుగా పిల్లలకు బహుమతులను అందించారు. ఎంఈఓ. ఎస్వి రమణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కుర్రే వెంకటేశ్వరరావు సహకారంతో తల్లి, దండ్రులకు, పిల్లలకు మధ్యాహ్న భోజనాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంఆర్పి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లి, దండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

### రైతులకు వంతెన నిర్మాణంపై

# స్పందించిన ఎమ్మెల్యే పంతం

**శహపురం మురుకు కాలవను పరిశీలించిన ఆత్మ చైర్మన్ చంద్రశేఖర్**



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప గ్రామం రైతులు సహపురం మురుకు కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరడంతో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ స్పందించారని రైతులు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆత్మ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ కరప గ్రామం రైతులతో కలిసి పంట పొలాల్లోకి వెళ్లి ఆయుకట్టు, రైతులు పండించిన పంట, ఎరువులు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు వంతెన లేకపోవడం వల్ల తీసుకువచ్చేందుకు రైతులు పడుతున్న అవస్థలు స్వయంగా తెలుసుకున్నారు. సహపురం మురుకు కాలవను వంతెన నిర్మాణానికి అనుకూలమైన రైతులతో మాట్లాడినఅంశాలు, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఫోటోలు వీడియో రూపంలో తీసుకున్నారు. ఈ పూర్తి సమాచారాన్ని ఎమ్మెల్యే పంతం నానాజీకి అందజేస్తానని ఆత్మ చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరప సొసైటీ చైర్మన్ సైనవరపు భవాని శంకర్, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, కరెడ్ల చిలకమ్మా, గొర్రెల కామేశ్వరరావు, తుమ్మలపల్లి సూర్యనారాయణ, పేకేటి దుర్గాప్రసాద్, పేపకాయల అంజి, పెంకె వీరబాబు తదితర రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు విలువలూ ముఖ్యం

**విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి - విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చిన మంత్రి నారా లోకేష్**
**కత్తిపూడి జడ్పీ హైస్కూల్ మెగా పేరెంట్స్ సమావేశంలో వెన్నా శివ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తనపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) పేర్కొన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష పథకంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ (మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్) కార్యక్రమాలను శుక్రవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువు కోవాలి అన్నారు. నేటి ఆధునిక సమాజంలో కొంత మంది విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలతో పెడదారి పడుతున్నారని, విద్యార్థుల ప్రవర్తనపై పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లి దండ్రులతో సమావేశాలు (మెగా పిటిఎం) నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది అన్నారు. తుని బ్లాక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారు అన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఇసరపు సురేష్, కత్తిపూడి సొసైటీ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహద పడతాయి అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్వి రమణ, మాజీ ఎంపీటీసీ.సభ్యులు కంచిబోయిన శ్రీను, గ్రంధి చక్రి, కొయ్యా రమణ, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 70వ వర్ధంతి

**ఘన నివాళులర్పించిన రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల**
**వైస్ చైర్మన్ కొమ్ముల తిరుపతిరావు**



**ప్రత్తిపాడు, విశ్వం వాయస్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం పత్తిపాడు అంబేద్కర్ భవనం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఖాధి మరియు గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్మలు తిరుపతి రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ అంబేద్కర్ 70 వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన బడుగు బలహీన వర్గాలకు భారతదేశంలో రక్షణ కల్పించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల రిజర్వేషన్ కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని పేద వర్గాల కొంత మేర అభ్యున్నతి సాధించారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే, అంబేద్కర్ లాంటి మేధావి భారతదేశంలో పుట్టడం గర్వకారణం అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడే యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల అన్ని వర్గాల వాళ్ళు సమన్యాయం పాటిస్తున్నారని భారతజాతి ఉన్నత కాలం అంబేద్కర్ ను గౌరవించవలసిన బాధ్యత ఉందని భారతీయులందరూ అంబేద్కర్ సేవలు మరువరాదని అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ములు తిరుపతిరావు, తో పాటు సర్పంచ్ వెంకటరత్నం, మాజీ సర్పంచ్ మూర సత్యనారాయణ వరప్రసాద్. సి.బి.సి.ఐ.డి, గుర్రాల సత్యనారాయణ, ఐ.టి.టి. కాకినాడ జిల్లా నాయకులు చెట్టు బత్తుల నానిబాబు, రావూరి తాతాజీ, మదినే దొరబాబు, కమిటీ సభ్యులు మురారి చినబాబు, కడుగుల నాగేంద్ర, ఈరుగుల చక్రం, కందిమల్ల రవి, కాకర నాగేశ్వరరావు, బులిపే సూరిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఘనంగా శ్రీ గౌరీ శంకర్ మహోత్సవము

**ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు**
**ముఖ్యఅతిథిగా మురళి కృష్ణంరాజు**

**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో ఈరోజు జరిగిన శ్రీ గౌరీ శంకర్ మహోత్సవము నకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు & ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణంరాజు శ్రీ గౌరీ శంకర్ లను దర్శనం చేసుకుని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారికి 15000/- రూ విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు ఏలేశ్వరం పట్టణ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా కరప మండల సర్వసభ్య సమావేశం




**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం కరపలో మండల సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక చంద్రన్న సమావేశ భవనం నందు ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ శాఖల పనితీరుపై మండల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. తొలిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సమీక్షలు ప్రభుత్వ వైద్యం పేదలకు సక్రమంగా అందడం లేదని, సబ్ సెంటర్లో మందులు ఉండటం లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రోగులకు వైద్యం అందక ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్లు ఆశ్రయించడం జరుగుతుందని, యాప్‌ల పేరుతో ఆయా సెంటర్లకే హెల్త్ సిబ్బంది పరిమితం అవుతున్నారని పలువురు సర్పంచులు ప్రశ్నించారు. దీనిపై డాక్టర్ ఏంజలీనా వివరణ ఇచ్చారు. తహశీల్దార్ టి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గతంలో పట్టాలి ఇచ్చిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా ఇళ్ల స్థలాలకు పెట్టేవారు వాళ్ళ పేర్లు ఎటువంటి ఇంట స్థలం ఉండరాదని తెలిపారు. కుక్కల నిర్మూలన విషయంలో పంచాయతీదె కీలకపాత్ర అని పశు వైద్య కారి తెలిపారు. 2025 -26 సంవత్సరం సవరణ బడ్జెట్, 2026- 2027 సంవత్సరమునకు అంచనా బడ్జెట్లోని వివరాల్ని చదివి సూపర్డెంట్ వినిపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాస్, కర్రీ శ్రీనివాస్, ఎంఈఓ కెవి కృష్ణవేణి జేఈ శైలజ హౌసింగ్ ఏఈ నాగేష్ ఏవో ఐ.సత్య సూపర్డెంట్ నరసింహ ఏపీ ఎం సత్యవతి వేములవాడ సొసైటీ చైర్మన్ దూడల నారాయణ,సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిపాలెం అగ్ని బాధితులకు బార్లపూడి క్రాంతి సాయం



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్ళు దగ్ధమై సర్వం కోల్పోయి నిరాశ్రయులైన రాళ్ల అప్పారావు, రాళ్ల రాజు, రాళ్ళ ఆనందరావు కుటుంబాలను ప్రత్తిపాడు జనసేన పార్టీ నాయకురాలు బార్లపూడి క్రాంతి శనివారం పరామర్శించారు. నిరాశ్రయులైన మూడు బాధిత కుటుంబాలకూ తన సానుభూతిని వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10,000 చొప్పున మూడు కుటుంబాలకూ రూ. 30,000 లన, అలాగే పాక్షికంగా దగ్ధమైన ఇంటి కుటుంబానికి రూ. 5,000 చొప్పు మొత్తం రూ. 35,000 లను ఆర్థిక సహాయంగా అందించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు. పల్లె ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ దిశగా జన సైనికులు చర్యలు చేపట్టాలని బార్లపూడి క్రాంతి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు ఘాతంతో అగ్ని ప్రమాదాలు సంభవించి గృహాలు దగ్ధం అయ్యే ప్రమాదాలను నివారించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరతామని క్రాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు సూర్నీడి సురేష్ కుమార్, బోసు రాజు, ఉలవల నాని, జ్జి, కర్రి జయబాబు, సత్యంశెట్టి రాజేష్, మాగాపు రాజా తదితరులు పాల్గొన్నారు.





### బాల్యవివాహాలు చట్ట విరుద్ధం

# బాల్య వివాహ రహిత భారత్

## జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ఐసి క్రాంతిలాల్




**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా సంపత్నగర్, రాజమహేంద్రవరం రూరల్ జెడ్పి హెచ్ స్కూల్ నందు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెక్షన్ ఆఫీసర్-ఎన్ఐసి జి.క్రాంతిలాల్ మాట్లాడుతూ అస్సలు బాల్యవివాహం అంటే ఏమిటి, బాల్యవివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం కనీస వివాహ వయస్సు అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేస్తే ఆ వివాహాన్ని బాల్యవివాహం అంటారు.

**బాల్యవివాహాలు ఎందుకు జరుగుతున్నాయి**

సమాజంలో జరిగే అసాంఘిక దూరచారాల వలన, పెరుగుతున్న టెక్నాలజీ పరంగా యువత మరియు కుటుంబంలో మార్పులు జరగటం, సామాజిక మధ్యమాలు మరియు అవగాహనలోపం వలన బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

**బాల్యవివాహాలు జరగటానికి గల కారణాలు**

మేనరిక వివాహాలు, ప్రేమ వివాహాలు, దగ్గర సంబంధాలు,మంచి సంబంధాలు రావడం, కుటుంబ అనారోగ్య సమస్యలు,ఆర్థిక ఇబ్బందులు, ఇంట్లో పెద్దవాళ్ళు ఉంటే వాళ్ళు బ్రతికుండగానే మనవడి పెళ్లి చూడాలి లేదా మనవరాలు పెళ్లి చూడాలి అనే కోరికలు మొదలగు సమస్యలు వలన బాల్యవివాహాలు ఎక్కువగా జరగటానికి కారణాలుగా ఉంటున్నాయి. బాల్య వివాహాలను అంతం చేయడంలో ఈ హక్కుల ఉల్లంఘనకు కారణమయ్యే లింగ అసమానత మరియు వివక్షత, విద్య లేకపోవడం మరియు పేదరికం వంటి అనేక సవాళ్లను ఎదుర్కోవడం కూడా ఉంటుందని మేము గుర్తించడం జరుగుతుంది. ఇందులో ఐదు కీలక రంగాలను కవర్ చేయడం జరుగుతుంది.

1.కౌమార బాలికల అభివృద్ధి మరియు భాగస్వామ్యానికి మద్దతు, 2.కౌమారదశలో ఉన్న బాలికలు మరియు బాలుర హక్కులను పరిరక్షించడానికి చట్టపరమైన వ్యవస్థలను బలోపేతం చేయడం న్యాయవాదం, విధానాలు, కార్యక్రమాలు మరియు పురోగతిని ట్రాక్ చేయడానికి బలమైన ఆధారాలను నిర్మించడానికి అత్యాధునిక పరిశోధనలను నిర్వహించడం. 3.బాల్యవివాహాల ప్రమాదంలో ఉన్న లేదా ప్రభావితమైన కౌమారదశకు, ముఖ్యంగా బాలికలకు సహాయం చేయడానికి సేవలను బలోపేతం చేయడం మరియు బాలికలలో పెట్టుబడులు పెట్టడం మరియు వారికి మద్దతు ఇవ్వడం అవసరం గురించి అవగాహన పెంచడం మరియు వారి అవకాశాలను అణచివేసే సామాజిక అంచనాలను మార్చడం. బాల్యవివాహ నిరోధక అధికారులు గా ఎవరెవరు ఉంటారు. జి.ఓ.ఎమ్ ఎస్ నెం-31&39 ప్రకారం, గ్రామ మరియు వార్డ్ స్థాయిలో- పంచాయతీ/వార్డ్ సెక్రటరీ, గ్రామ రెవిన్యూ అధికారి, మహిళా సంరక్షణ కార్యదర్శి మండల మరియు మునిసిపల్ స్థాయి: మండల రెవిన్యూ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యా అధికారి,ఐ సి డి ఎస్ సూపెర్వైసోర్ మరియు మునిసిపల్ కమీషనర్.

పోలీస్ స్టేషన్ స్థాయి: చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ ఆఫీసర్.

బ్లాక్ స్థాయి: చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్స్ ఆఫీసర్ (సిడిపిఓ)

డివిజినల్ స్థాయి: సబ్ కలెక్టర్/రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్

జిల్లా స్థాయి: కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఈయొక్క అధికారులను బాల్య వివాహ నిరోధక అధికారులుగా నియమించడం జరిగింది. అలాగే గ్రామ మరియు వార్డ్ స్థాయిలో బాల్యవివాహ నిర్మూలన మరియి పర్యవేక్షణ కమిటీలను జి. ఓ. ఎమ్ ఎస్ నెం: 1 ప్రకారం 11 మంది సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చెయ్యడం జరిగింది, ఈరోజు కమిటీలో సర్పంచ్/కార్పొరేటర్ ఛైర్పర్స గా ఉంటారు, మహిళా సంరక్షణ కార్యదర్శి మెంబెర్ కన్వీనర్ గా ఉంటూ బాలల యొక్క సంరక్షణకు విధులు నిర్వహిస్తారు. ఈయొక్క 11 మంది సభ్యులు ప్రతి మొదటి మరియు మూడవ శుక్రవారం గ్రామ మరియు వార్డ్ స్థాయి బాలల సంక్షేమ మరియు రక్షణ కమిటీ మీటింగ్స్ నిర్వహించడం జరుగుతుంది. 18 సంవత్సరాలలోపు బాలలకు ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్న లేదా ఎటువంటి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్- 1098, పోలీస్-100 మరియు అత్యవసర హెల్ప్ లైన్-112 కి ఫోన్ చేసి సమాచారం అందించగలరు,ఫోన్ ద్వారా సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, లీగల్ కమ్ ప్రొబెషన్ ఆఫీసర్ ఎస్ శ్రీగౌరీ మాట్లాడుతూ ఈయొక్క బాల్యవివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం - నేరాలు మరియు శిక్షలు అబ్బాయికి -21 సంవత్సరాల, అమ్మాయికి - 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేసుకుంటే, వరుడుకి 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయి. వివాహం జరిపించినందుకు శిక్ష: ఒక వ్యక్తి ఏదైనా బాల్య వివాహాన్ని నిర్వహిస్తే, నడిపిస్తే, దర్శకత్వం వహించినా లేదా ప్రోత్సహించినా, అతనికి 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయి. వివాహాన్ని ప్రోత్సహించడం/ అనుమతించడం వల్ల శిక్ష: పిల్లల బాధ్యత వహించే ఏ వ్యక్తి అయినా, తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లేదా సంస్థ లేదా వ్యక్తుల సంఘం సభ్యుడు సహా మరే ఇతర వ్యక్తి అయినా, బాల్య వివాహాన్ని ప్రోత్సహించే లేదా అనుమతించే ఏదైనా చర్య చేసినా లేదా దానిని నిరోధించడంలో నిర్లక్ష్యంగా విఫలమైనా, అలాంటి వివాహానికి హాజరు కావడం లేదా పాల్గొనడం సహా, 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయి. ఈ చట్టం కింద నేరం గుర్తించదగినది మరియు బెయిలబుల్ కానిదని వివరించడం జరిగింది, అలాగే విద్యార్థులతో బాల్య వివాహ వ్యతిరేకత గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కె శ్రీనివాసరావు, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ బి రాజకుమార్, స్థానిక మహిళా సంరక్షణ కార్యదర్శి సత్య కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# 8న యధాతధంగా 'మీకోసం'

### - కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు డిసెంబర్ 8 వ తేదీ సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్, డివిజన్, మున్సిపల్, మండల, గ్రామ/వార్డు సచివాలయ స్థాయిల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం" యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ వేదిక ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతిపత్రాలను ముందుగానే ఆన్లైన్‌లో Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే, అర్జీల స్థితి తెలుసుకోవడానికి పౌరులు 1100 నంబర్‌కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు లోబడి జిల్లా కేంద్రానికి వొచ్చే బదులు డివిజన్ మండల స్థాయి అధికారులకు మీ అర్జీలు అందచేయాలని, వాటిపై జిల్లా కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు పరిష్కార నేపథ్యంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలు స్వీకరణ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సహకారం అందించేందుకు రాత సహాయకుల ఏర్పాటు, రిసెప్షన్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. వికలాంగులకు అనుకూల సౌకర్యాలు, తాగునీరు వంటి వసతులు సిద్ధం చేయాలని, సిఎమ్‌వో రిపోర్టులు సమయానికి పంపాలని జిల్లా మీకోసం నోడల్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. జిలా మున్సిపల్ మండల స్థాయి అధికారులు కలెక్టరేట్ నుంచి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అలాగే, పౌర సేవలు మరింత మెరుగుపడేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.

### ధాన్యం కొనుగోలు

# వేగంగా కొనసాగుతుంది

## జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలు కార్యక్రమం వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 35,391 మంది రైతుల నుంచి 2,63,423.160 మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం విలువ రూ.601.79 కోట్లు కాగా ఇందులో రూ.540.08 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.61.71 కోట్లు జమ చేయనున్నట్లు వివరించారు. మొత్తం 212 ఆర్ఎస్కేలు ఉండగా, అందులో 208 కేంద్రాలు ప్రారంభించామన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కొరకు 49,138 ఎఫ్‌టీవోలు సృష్టించగా, 43,681 ఎఫ్‌టీవోల ద్వారా రైతులకు చెల్లింపులు పూర్తయ్యాయని, ఇంకా 5,457 ఎఫ్‌టీవోలు చెల్లింపులకు సంబంధించి చర్యలు పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లాలో వరి కొనుగోలు జోరందుకుంది**

జిల్లాలో మండలాల వారీగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు వివరాలు ఇలా ఉన్నాయి. నిడదవోలు మండలంలో 5,347 మంది రైతుల నుంచి 37,208.840 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 7,522 ఎఫ్‌టీవోలలో 7,070 చెల్లింపులు జరుగగా రూ.84.97 కోట్లలో రూ.80.45 కోట్లు చెల్లించారు. కోవ్వూరులో 2,524 మంది రైతుల నుంచి 23,985.080 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 3,646 ఎఫ్‌టీవోలలో 3,316 చెల్లింపులు పూర్తవగా మొత్తం విలువ రూ.56.39 కోట్లు, చెల్లింపులు రూ.52.26 కోట్లు. ఉండ్రాజవరం మండలంలో 2,931 మంది రైతుల నుంచి 23,136.440 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 4,553 ఎఫ్‌టీవోలలో 3,846 చెల్లింపులు జరిపారు. మొత్తం విలువ రూ.53.02 కోట్లు, చెల్లింపులు రూ.45.74 కోట్లు.

బిక్కవోలు మండలంలో 4,484 మంది రైతులు 20,163.560 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 5,615 ఎఫ్‌టీవోలలో 4,988 చెల్లింపులు జరిగాయి. వరి విలువ రూ.44.63 కోట్లు, చెల్లింపు రూ.40.17 కోట్లు. తాళ్లపూడిలో 1,496 మంది రైతుల నుంచి 17,521.880 మెట్రిక్ టన్నులు తీసుకుని, 2,610 ఎఫ్‌టీవోలలో 2,318కి చెల్లింపులు పూర్తి చేశారు. మొత్తం విలువ రూ.40.37 కోట్లు, చెల్లింపులు రూ.36.10 కోట్లు. చాగల్లు మండలంలో 2,445 మంది రైతులు 17,153.800 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 3,576 ఎఫ్‌టీవోలలో 3,354 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.39.23 కోట్లు, అందులో రూ.37.07 కోట్లు చెల్లించారు.

అనపర్తిలో 4,115 మంది రైతుల నుంచి 15,041.080 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 5,110 ఎఫ్‌టీవోలలో 4,433 చెల్లింపులు జరిగాయి. విలువ రూ.32.09 కోట్లు, చెల్లింపులు రూ.28.53 కోట్లు. దేవరపల్లిలో 1,097 మంది రైతుల నుంచి 14,752.760 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 1,621 ఎఫ్‌టీవోలలో 1,366 చెల్లింపులు చేశారు. వరి విలువ రూ.35.05 కోట్లు, చెల్లింపులు రూ.30.42 కోట్లు. సీతానగరం మండలంలో 1,651 మంది నుంచి 13,669.640 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 2,321 ఎఫ్‌టీవోలలో 1,979 చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తం విలువ రూ.31.21 కోట్లు, చెల్లింపులు రూ.26.55 కోట్లు.

రాజానగరం మండలంలో 1,589 మంది రైతులు 12,859.280 మెట్రిక్ టన్నులు విక్రయించగా 2,093 ఎఫ్‌టీవోలలో 1,953 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.29.49 కోట్లు, చెల్లింపులు రూ.27.20 కోట్లు. పెరావళిలో 1,728 మంది రైతులు 12,728.160 మెట్రిక్ టన్నులు అమ్మగా 2,587 ఎఫ్‌టీవోలలో 2,243 చెల్లింపులు పూర్తయ్యాయి. రూ.28.92 కోట్లలో రూ.25.82 కోట్లు చెల్లించారు. నల్లజర్ల మండలంలో 1,217 మంది రైతుల నుంచి 12,440.240 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 1,600 ఎఫ్‌టీవోలలో 1,526కి చెల్లింపులు జరిగాయి. మొత్తం విలువ రూ.28.81 కోట్లు, చెల్లింపులు రూ.27.42 కోట్లు.

కడియం మండలంలో 1,470 మంది రైతులు 10,832.680 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 2,091 ఎఫ్‌టీవోలలో 1,986 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.25.09 కోట్లు, చెల్లింపులు రూ.24.07 కోట్లు. గోపాలపురం మండలంలో 986 మంది నుంచి 10,052.400 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,141 ఎఫ్‌టీవోల ద్వారా రూ.19.91 కోట్లు చెల్లించారు. వరి విలువ రూ.23.13 కోట్లు. గోకవరం మండలంలో 929 మంది నుంచి 9,115.000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,104 ఎఫ్‌టీవోలలో 837 చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తం విలువ రూ.20.80 కోట్లు, చెల్లింపులు రూ.16.09 కోట్లు.

కొరుకొండలో 731 మంది రైతుల నుంచి 7,064.120 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 884 ఎఫ్‌టీవోలలో 603 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.15.51 కోట్లు కాగా రూ.10.86 కోట్లు చెల్లించారు. రంగంపేట మండలంలో 469 మంది నుంచి 4,401.520 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 590 ఎఫ్‌టీవోలలో 487 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.10.14 కోట్లు, చెల్లింపులు రూ.8.55 కోట్లు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 182 మంది రైతుల నుంచి 1,296.680 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 243 ఎఫ్‌టీవోలలో 235 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.2.94 కోట్లు కాగా, రూ.2.87 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.

### డాక్టర్ మార్టిన్ గుళ్ళ ఆధ్వర్యంలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## రెండు వేలమందికి చీరలు పంపిణీ



**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక చర్చిపేట వద్ద ఉన్న సెయింట్ లూథరన్ చర్చి మైదానంలో వైఎంసి కాతేరు శాఖ,గ్రేటర్ రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కాతేరు వై.ఎంసి శాఖ అధ్యక్షుడు రెవ డాక్టర్ మార్టిన్ గుళ్ళ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హాజరయ్యారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా 2 వేల మంది పేదలకు చీరలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,ఇతర అతిథుల చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా రెవ డాక్టర్ మార్టిన్ గుళ్ళ మాట్లాడుతూ సమాజంలోని అన్ని మతాలవారికి సేవ కార్యక్రమాలు చేపట్టడమే తమ లక్ష్యమని చెప్పారు.వైఎంసి కాతేరు శాఖ, గ్రేటర్ రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ కలిసి ఈ క్రిస్మస్ వేడుకలు నిర్వహించినట్లు వివరించారు. ఇటీవల కాలంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను పరిష్కరించడానికి గ్రేటరు రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ ఏర్పడి సమర్థవంతంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పొరుగువారిపట్ల దయతో ఉండాలని చెప్పిన యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించాలని,శాంతి సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పే క్రిస్మస్ వేడుకల్లో పేదలకు కానుకలు ఇచ్చేందుకు క్రైస్తవ సోదరులు సంతోషంతో ముందుకు వస్తారని కొనియాడారు .వేడుకల్లో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు,కాశి నవీన్ కుమార్, డాక్టర్ రోలండ్ విలియమ్స్,సుధా జేమ్స్, రెవ.టి.ఎస్.వి.ప్రసాద్ రెడ్డి, కె.శామ్యూల్ బాబు, ఎం.ఎన్.సుధాకర్, రెవ ఆర్థర్ ప్రసాద్, రెవ డేవిడ్,రెవ.షాలోంరాజు, డాక్టర్ సుధా సమత, రోషన్, బిషప్ సజని విజయకుమార్, రెవ.సునిల్ నయనల్, ఎ.సునిల్ కుమార్, జిల్లా నుంచి వై.ఎం.సి.ఎ.నాయకులు తదితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో మూడువేలమంది పాల్గొన్నారు. విమానాల రద్దుతో క్రిస్మస్ వేడుకలకు హాజరుకాలేక పోయిన కె.ఎస్.జేమ్స్ అమెరికా నుంచి తన సందేశాన్ని పంపించారు.

### 8న నిడదవోలు ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# జాబ్ మేళా

**రాజమహేంద్రవరం/నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 8 (సోమవారం) ఉదయం 10 గంటలకు నిడదవోలు ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.జ్యోతి మాట్లాడుతూ, సోమవారం నిర్వహిస్తున్న జాబ్ మేళా లో అర్హత ఉన్న నిరుద్యోగ యువత హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కిసాన్ మార్ట్, క్రెడ్ ఆక్సిస్ గ్రామీణ, ఆపాక్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్బిఐ కర్డ్స్, ఆర్‌బిఎల్ కర్డ్స్ తదితర సంస్థలు పాల్గొంటున్నాయని, ఇవి పలు ఖాళీల భర్తీకి నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని కె.హరీష్ చంద్ర ప్రసాద్ వెల్లడించారు. 12వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ చదివినవారు లేదా అనుభవం ఉన్నవారు, 19 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులు పాల్గొనవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని చెప్పారు. జాబ్ మేళాకు హాజరు అయ్యే వారు ముందుగానే నైపుణ్యం పోర్టల్‌లో వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95332 21189 నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

# చాంబర్ ట్రస్టు వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక గౌతమ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక రామదాసుపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు వారి అభ్యర్థన మేరకు విద్యార్థుల సౌలభ్యం నిమిత్తం రూ.40 వేలు విలువ చేసే 2 బీరువాలు,,3 ఐరన్ రాక్స్, ప్రింటర్,70 కంచాలు అందచేశారు. వీటిని స్కూలు హెడ్ మిస్ట్రస్ దడాల సుహాసిని,మాజీ కార్పొరేటర్లు మొకమాటి సత్యనారాయణ, అగురుధనరాజ్, కె.లక్ష్మి, పి.రమేష్ బాబు ,కె.ఫణీంద్ర తదితరులకు ట్రస్టు ఉపాధ్యక్షుడు మద్దుల మురళీకృష్ణ,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శులు యలమర్తి వెంకటేశ్వరరావు( బాబు), దేవత సుధాకర్, డైరెక్టర్లు మండవిల్లి వెంకటరాజు (రాజా) లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ),సత్యవరపు గోపాలకృష్ణ, సభ్యుడు శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా అందచేసినట్లు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలియచేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

### అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్

**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జార్జి ఆంథోని, ఏ ప్రసాద్ కుమార్, ఉపాధ్యక్షులు కే సాయి బాబా అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గోకవరం బస్టాండ్ వద్దనున్న కాంస్య విగ్రహానికి శనివారం అసోసియేషన్ తరపున పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర కీలకమన్నారు.అంటరానితనం నిర్మూలనకు, మహిళల సమానత్వానికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆలోచన విధానం వల్ల సమాజంలో అందరూ సంతోషంగా ఉంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నక్కా సోమేశ్వరరావు, సలహాదారులు కె. రమేష్, జి శేషగిరిరావు, సంయుక్త కార్యదర్శి కే శ్యామ్ కుమార్, సభ్యులు టీఎస్ ప్రభాకర్,సిహెచ్ సరస్వతిరావు,కే.సతీష్, వై సాల్మన్ రాజు, డి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా వాయిస్



## భారత క్రికెట్‌లో కొత్త సంచలనం..

# యశస్వి జైస్వాల్ ధమాకా,, 4వ మ్యాచ్‌లోనే తొలి వన్డే సెంచరీ

భారత్, సౌతాఫ్రికా మధ్య విశాఖపట్నంలో జరుగుతున్న సిరీస్ నిర్ణయాత్మక మూడవ వన్డే మ్యాచ్‌లో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. సౌతాఫ్రికా నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జైస్వాల్ తన కెరీర్‌లో కేవలం నాలుగో వన్డే మ్యాచ్‌లోనే మొట్టమొదటి సెంచరీని నమోదు చేసి సంచలనం సృష్టించాడు. భారత్, సౌతాఫ్రికా మధ్య విశాఖపట్నంలో జరుగుతున్న సిరీస్ నిర్ణయాత్మక మూడవ వన్డే మ్యాచ్‌లో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. సౌతాఫ్రికా నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జైస్వాల్ తన కెరీర్‌లో కేవలం నాలుగో వన్డే మ్యాచ్‌లోనే మొట్టమొదటి సెంచరీని నమోదు చేసి సంచలనం సృష్టించాడు. అతని సెంచరీతో భారత్ విజయానికి చేరువైంది.శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా జట్టులో చోటు దక్కించుకున్న జైస్వాల్, ఈ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లలో (18, 22 పరుగులు) పెద్దగా రాణించలేకపోయాడు. కానీ కీలకమైన మూడో మ్యాచ్‌లో మాత్రం చెలరేగాడు. కార్బిన్ బాష్ వేసిన 36వ ఓవర్‌లోని రెండో బంతికి ఒక పరుగు తీసి, 111 బంతుల్లో తన తొలి వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ సెంచరీలో 10 ఫోర్లు, 1 సిక్సర్ ఉన్నాయి. దీంతో మూడు ఫార్మాట్‌లలో (టెస్టులు, టీ20, వన్డే) సెంచరీ సాధించని లోటును జైస్వాల్ భర్తీ చేశాడు. అంతకుముందు, జైస్వాల్ 75 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సర్‌తో తొలి వన్డే హాఫ్ సెంచరీ  కూడా పూర్తి చేసుకున్నాడు. జైస్వాల్ తన సెంచరీకి చేరువవుతున్న సమయంలో వన్‌డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లీ కూడా అతనికి అద్భుతమైన సహకారం అందించాడు. కోహ్లీ బ్యాటింగ్‌లో ఉన్నప్పుడు కార్బిన్ బాష్ వేసిన 34వ ఓవర్‌లో ఒక బౌండరీ కొట్టడంతో పాటు, వెంటనే నో లుక్ సిక్స్ తో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. 34 ఓవర్ల తర్వాత భారత్ స్కోరు 214/1 కి చేరుకుంది, అప్పటికి కోహ్లీ 30 పరుగులతో, జైస్వాల్ 96 పరుగులతో ఉన్నారు. ముందుగా అవుట్ అయిన ఓపెనర్ రోహిత్ శర్మ (75 పరుగులు) ఈ మ్యాచ్‌లోనే తన 27వ పరుగును పూర్తి చేయడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో 20,000 పరుగులు సాధించిన నాల్గవ భారత ఆటగాడిగా నిలిచాడు. ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ చెరో 4 వికెట్లు తీసి దక్షిణాఫ్రికా జట్టును 270 పరుగులకే ఆలౌట్ చేయడంతో భారత్ ఛేజింగ్‌లో బలమైన స్థితిలో ఉంది.



# వైభవ్ ఒంటరి పోరాటం.. 14 సిక్సర్లు, 197 రన్స్.. ఇది మామూలు ఊచకోత కాదు మామ..

సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ 2025లో బీహార్ జట్టు ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేనప్పటికీ, ఆ జట్టు యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ బ్యాట్ మాత్రం పరుగుల వరద పారించింది. జట్టులోని ఇతర ఆటగాళ్లతో పోలిస్తే వైభవ్ సూర్యవంశీ కేవలం వేగంగానే కాకుండా, అత్యధిక పరుగులు కూడా సాధించాడు. అయితే క్రికెట్ అనేది టీమ్ గేమ్ అయినందున, ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రదర్శన జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. దీని ఫలితంగా కేవలం 10 రోజుల వ్యవధిలో బీహార్ జట్టు వరుసగా ఆరో ఓటమిని ఎదుర్కొంది. వైభవ్ ప్రదర్శన చాలా అద్భుతంగా ఉన్నా, మిగిలిన జట్టు వైఫల్యం కారణంగా ఆ విజయం దక్కడం లేదు.డిసెంబర్ 6న జరిగిన మ్యాచ్‌లో కూడా బీహార్ జట్టుకు ఓటమి తప్పలేదు. హైదరాబాద్ జట్టు బీహార్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో బీహార్ జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. అద్భుత ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీ కేవలం 11 పరుగులు మాత్రమే చేసి త్వరగా అవుట్ కావడంతో, దాని ప్రభావం మొత్తం ఇన్నింగ్స్‌పై పడింది. వైభవ్ త్వరగా పెవిలియన్ చేరడంతో, బీహార్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 132 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ చిన్న లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు కేవలం 12.5 ఓవర్లలోనే ఛేదించి సులభంగా విజయాన్ని నమోదు చేసింది. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో బీహార్ జట్టు పరుగుల పట్టికలో అట్టడుగున నిలిచింది. నవంబర్ 26న తమ మొదటి మ్యాచ్ ఆడిన బీహార్, డిసెంబర్ 6 నాటికి ఆడిన 6 మ్యాచ్‌లలో 6 ఓటములను చవిచూసింది. దీంతో ఈ టోర్నమెంట్‌లో ఆ జట్టు ఇంకా ఖాతా తెరవలేకపోయింది. జట్టులోని మిగిలిన ఆటగాళ్ల ప్రదర్శనలో స్థిరత్వం లేకపోవడం ఈ ఓటములకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. టోర్నమెంట్‌లో బీహార్ జట్టు వరుసగా ఓడిపోతున్నప్పటికీ, వైభవ్ సూర్యవంశీ మాత్రం అత్యంత అద్భుతమైన గణాంకాలను నమోదు చేశాడు. వైభవ్ ఆడిన 6 మ్యాచ్‌లలో మొత్తం 197 పరుగులు చేశాడు. ఇందులో 14 సిక్సర్లు ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ 168.37గా, బ్యాటింగ్ సగటు 39.40గా ఉంది. వైభవ్ ఒక్కడే మొత్తం 14 సిక్సర్లు కొట్టగా, బీహార్ జట్టులోని మిగిలిన ఆటగాళ్లంతా కలిసి కూడా 14 సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. వైభవ్ వ్యక్తిగత నైపుణ్యం, మిగిలిన జట్టు సభ్యుల బలహీనమైన ప్రదర్శన మధ్య ఉన్న ఈ వ్యత్యాసమే, సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ 2025లో బీహార్ గెలవకపోవడానికి ప్రధాన కారణంగా మారిందని విశ్లేషకులు చెబుతున్నారు.



## చీరలో అందంగా

# రెజీనా..

అందాల చిన్నది రెజీనా కసాండ్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది పిల్లా నువ్వు లేని జీవితం అనే సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, తన అందం, నటనతో తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అందాల ముద్దుగుమ్మ రెజీనా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ సాయిధరమ్ తేజ్ సరసన పిల్లా నువ్వు లేని జీవితం మూవీలో నటించి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఈ మూవీలో ఈ ముద్దుగుమ్మ నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఈ చిన్నదాని అందానికి తెలుగు ఆడియన్స్ మంత్రముగ్ధులయ్యారు. ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి వరసగా అవకాశాలు తలుపుతట్టాయి. దీంతో సుబ్రమణ్యం ఫర్ సేల్, సౌఖ్యం, కొత్త జంట, రొటీన్ లవ్ స్టోరీ, ఇలా చాలా సినిమాల్లో హీరోయిన్, కొన్ని సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా నటించి, తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ చిన్నది. తన అందం, అభినయంతో ఎంతో మంది మనసు దోచుకున్న ఈ బ్యూటీకి మెల్లిగా తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ చిన్నది కోలీవుడ్ చక్కేసి అక్కడే పలు సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఈ బ్యూటీ ఎప్పుడూ నెట్టింట తన అందాలతో సందడి చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. చీరలో చూడ ముచ్చటగా ఉన్న ఫొటోస్ షేర్ చేయడంతో అవి క్షణంలో వైరల్ అవుతున్నాయి. ఇక వీటిని చూసిన ఈ ముద్దుగుమ్మ అభిమానులు, క్యూట్, బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

## సినీ వాయిస్ CINEMA



# బొమ్మ దద్దరిల్లిపోవాల్సిందే..!

## అయ్యగారి కోసం రంగంలోకి పాన్ ఇండియా డైరెక్టర్..

అఖిల్ నెక్ట్స్ మూవీ విషయంలో ఆల్రెడీ క్లారిటీ వచ్చేసింది. కొత్త దర్శకుడితో నెక్ట్స్ మూవీని కన్ఫామ్ చేశారు అక్కినేని ప్రిన్స్. కానీ ఈ సినిమా పట్టాలెక్కడానికి మాత్రం ఇంకా చాలా టైమ్ పట్టేలా ఉంది. దీంతో అసలు అఖిల్ ఎందుకింత ఆలస్యం చేస్తున్నారన్న డిస్కషన్ జరుగుతోంది. అక్కినేని కుర్ర హీరో, అచ్చం హాలీవుడ్ హీరోల ఉండే హ్యాండ్సమ్ హీరో.. అయినా కూడా అఖిల్‌కు ఇప్పటి వరకు ఒక్క సాలిడ్ హిట్ పడలేదు. చేసిన సినిమాలన్నీ వరుస డిజాస్టర్స్ గా నిలిచాయి. వాటిలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ పర్లేదు అనిపించినా మిగతా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద పరాజాయాన్ని మూటగట్టు కున్నాయి. ఇక ఎన్నో అంచనాల నడుమ వచ్చిన ఏజెంట్ కూడా దారుణంగా డిజాస్టర్ కావడం అఖిల్ అభిమానులను నిరాశకు గురి చేసింది. మొదటి సినిమా మొదలుకొని ఒక్కటంటే ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకోలేదు. అఖిల్ తో చేసిన దర్శకులు కూడా ఆషామాషీ వ్యక్తులు కాదు. టాలీవుడ్ లో పేరున్న దర్శకులతో అఖిల్ సినిమాలు చేశాడు. కానీ హిట్ మాత్రం మనోడికి అందని ద్రాక్షలా మారింది. చివరిగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఏజెంట్ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. దీంతో అఖిల్ తర్వాతి ప్రాజెక్ట్ ఏంటన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈసారైనా అఖిల్ హిట్ కొడతాడా.? అన్న క్యూరియాసిటీ పెరిగింది. అందుకే కాస్త గ్యాప్ తీసుకున్నా పర్లేదు కానీ సాలిడ్ హిట్‌తో ఇండస్ట్రీని షేక్ చేయాలని అఖిల్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ఓ సినిమా లైనప్ చేశాడని తెలుస్తుంది. లెనిన్ అనే సినిమాను పట్టాలెక్కించాడు. రురల్ బ్యాక్డ్రాప్ లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కించను న్నారు. కానీ ఈ సినిమాకు హీరోయిన్ కష్టాలు మొదల య్యాయి. మొదటగా శ్రీలీలను హీరోయిన్‌గా ఫిక్స్ చేశారు. పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కానీ ఆతర్వాత ఆమె సినిమా నుంచి తప్పుకుంది. ఇప్పుడు మరో భామ నటిస్తుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో స్టార్ డైరెక్టర్ తో అఖిల్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఆ దర్శకుడు ఎవరో కాదు పాన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ నీల్. కేజీఎఫ్ సినిమాతో పాపులర్ అయిన ప్రశాంత్ నీల్ సలార్ సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే అఖిల్ తో సినిమా చేయడానికి ప్రశాంత్ నీల్ రెడీగా ఉన్నాడని తెలుస్తుంది. ఇప్పటికే దీని గురించి చర్చలు కూడా జరిగాయని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com